
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


సురేష్ కమ్యూనికేషన్స్ CSC
పాన్ కార్డు, పాస్‌పోర్టు
డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్
మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా
ఆర్.టి.ఎ సర్వీసెస్
జి.యస్.యం, జి.ఎస్టీ
ఎ.ఎస్.యం రిజిస్ట్రేషన్ & రెన్యూవల్
రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్
ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
లైఫ్ సర్టిఫికెట్లు
డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03


| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 140 | ది.3-9-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 140 | Date : 3-9-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

- అనకాపల్లికి చేరిన గోదారమ్మకు సీఎం జలహారతి
- జలం జీవం, జీవితం.. నీరుంటేనే సాగు బాగు
- సీఎంగా ఉన్న ప్రతిసారీ ప్రాజెక్టులకు, జలసంరక్షణకే ప్రాధాన్యం
- పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఉత్తరాంధ్రకు నీటి విడుదల
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- పోలవరం ఎడమ కాలువలో జలాలకు సీఎం ప్రత్యేక పూజలు..సాష్టాంగ నమస్కారం
- గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ఉత్తరాంధ్ర రైతుల ధన్యవాదాలు







**అనకాపల్లి,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి అడుగుపెట్టాయి. పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ప్రవహించిన గోదారమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకుని అనంతరం అక్కడే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనకాపల్లికి గోదారమ్మ తరలి వచ్చిన భావోద్వేగ వాతావరణం మధ్య పోలవరం ఎడమ కాలువలో నిల్చుని గోదావరి జలాలకు పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించిన సీఎం..జలహారతి ఇచ్చారు. కాలువకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో చేరిన స్థానికులు, రైతులు, మహిళలు పుష్పాలతో జలాలకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. అరుణవర్ణంలో పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోదావరి జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం చేశారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జలాలకు జలహారతి అనంతరం క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరుకుని స్థానిక రైతులతో కలిసి రెగ్యులేటర్ గేట్లను ఎత్తారు. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. తాండవ, వరహా, శారదా నదులతో పాటు ఏలేరు కాలువ లపై సైఫన్లు, ఆక్విడెక్టులను నిర్మించింది. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకూ రూ.4192 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసింది. ఎడమ కాలువ ద్వారా వచ్చిన నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జల వనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరుగనుంది. దీంతో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు, తాగు, సాగునీటి అవసరాల కోసం 23.44 టీఎంసీల నీటిని తరలించేలా ప్రణాళిక చేసినట్టు సీఎంకు జల వనరుల శాఖ అధికారులు వివరించారు.

**ఉత్తరాంధ్రలో బీళ్లన్నీ ఇక పంటలే..** అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలు పండుతాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అడుగుపెట్టి ఉత్తరాంధ్రకు తరలి వచ్చిన గోదారమ్మకు ప్రణమిల్లుతున్నానని తెలిపారు. గోదావరి మూడు పాయలు గౌతమి, వశిష్ఠ, వైనతేయ సముద్రంలో కలుస్తుంటే..ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి తరలి వచ్చిందన్నారు. తూర్పు కనుమలు, అడవులు, నదులు, వాగులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్య దేవుడి ఆశీస్సుల కోసం గోదారమ్మ ఇక్కడకు వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు గోదావరి జలాలను తీసుకువెళతామని ఆపై అరసవల్లి సూర్యనారాయణ స్వామి వద్దకు తరలించి వంశధార వరకూ గోదావరిని జలాలను తరలిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా ప్రణాళిక రూపొందించామని సీఎం తెలిపారు. తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. మరో రూ.800 కోట్లు ఖర్చు చేసి మొత్తం పనులు పూర్తి చేస్తామన్నారు. ఏలేరు కాలువపై సైఫన్, పంపా, తాండవ, వరాహ నదులపై ఆక్విడెక్టులు నిర్మించి కాలువ పనులు పూర్తి చేశామని చెప్పారు. తాళ్లపాలెంలో భూ వివాదాన్ని పరిష్కరించి నిర్వాసితులకు పునరావాసం కల్పించామన్నారు. లెఫ్ట్ కెనాల్‌లో ప్రవహిస్తున్న ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం, ప్రభుత్వ సమర్థత ఉన్నాయని సీఎం పేర్కొన్నారు.

**కూటమి వచ్చాక పోలవరానికి శాప విముక్తి..** 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు సాకారం కావడానికి ఏడు ముంపు మండలాలను రాష్ట్రంలో విలీనం చేసేలా కృషి చేశానని చంద్రబాబు తెలిపారు. ప్రతి సోమవారాన్ని పోల వారంగా మార్చుకుని 2019 వరకు 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయిందని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం ద్వారా ప్రజలే పోలవరానికి శాప విముక్తి కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ఏ మంచి జరిగినా తామే చేశామంటూ గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారానికి పాల్పడుతోందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, వెలిగొండ ప్రాజెక్టులు తామే కట్టామని చెప్పుకుంటోందని అన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఆ పార్టీకి సిగ్గు రావటం లేదన్నారు. అనకాపల్లికి నీరు కూడా తామే చేశామని చెప్పుకుంటారని పోలవరం పూర్తి అయితే మా గొప్పే అంటారన్నవారు. నేర చరిత్ర ఉన్న గొడ్డలి పార్టీది విధ్వంసమే అసలు నైజమని ముఖ్యమంత్రి అన్నారు.

## ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త లక్ష్య సాధనే ధ్యేయం - మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరైనా పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాల ఆడిటోరియంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ మరియు ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'పరిశ్రమల అభివృద్ధి సదస్సు'ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రాయితీలు, సంక్షేమ పథకాలను యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలుచేసే వివిధ స్వయం ఉపాధి పథకాలు , క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమం తదితర పథకాల ద్వారా లభించే ఆర్థిక ప్రోత్సాహకాలు, సాంకేతిక తోడ్పాటు మరియు యంత్ర పరికరాల సహకారాన్ని వినియోగించుకుని కొత్త పరిశ్రమలను స్థాపించాలని కోరారు. ఒక వ్యక్తి పారిశ్రామికవేత్తగా ఎదిగితే తన కుటుంబానికి మేలు జరగడంతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ఈ సదస్సులో విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ, కుటుంబాల సమగ్ర ఆర్థికాభివృద్ధికి విద్య, వృత్తి నైపుణ్యం మరియు స్వయం ఉపాధి ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, పరిశ్రమల అభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి విశ్వ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. సుధాకర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎం. మధు, గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల పథక సంచాలకులు, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావడమే లక్ష్యం

- ఉన్నత విద్య బలోపేతంపై ప్రభుత్వం దృష్టిసారించింది
- యువత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- విలువలు లేని వికసిత్ భారత్.. వికసిత్ భారత్ కాదు
- యువత విలువలు, కష్టపడేతత్వం అలవర్చుకోవాలి
- నర్సరావుపేట జేఎన్ టీయూ విద్యార్థులతో ముఖాముఖిలో మంత్రి లోకేష్



**నర్సరావుపేట,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని, యువత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు విలువలు, కష్టపడేతత్వం అలవర్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా నర్సరావుపేట మండలం కాకానిలోని జేఎన్ టీయూకే ఇంజనీరింగ్ కళాశాల నూతన వసతి గృహాలను ప్రారంభించిన అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో మంత్రి ముఖాముఖీ నిర్వహించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, యూనివర్సిటీలు, కళాశాలల్లో అద్భుతమైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు. అనేక కారణాల వ్యవస్థలు దెబ్బతిన్నాయి. విద్యా వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి నేను ప్రయత్నిస్తున్నాను. అకడమిక్ కేలండర్ ప్రకారం అన్ని జరగాల్సిన అవసరం ఉంది. గత రెండేళ్ల కాలం పాఠశాల విద్య బలోపేతానికి చర్యలు తీసుకున్నాం. అనేక సత్ఫలితాలు వచ్చాయి. నేను మంత్రి అయినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. ఉన్నత విద్యపైనా దృష్టి పెట్టాం. ల్యాబ్స్, స్కిల్ సెంటర్స్, పరిశ్రమలతో అనుసంధానంపై దృష్టి పెట్టాం. ఇంజనీరింగ్ నాలుగేళ్లు చదివిన తర్వాత ఉద్యోగాలు రావాలి. అందుకే కాలేజీలను పరిశ్రమలతో అనుసంధానం చేస్తున్నాం. ఇవన్నీ ఒక్కరోజులో జరగవు.

**విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావడమే లక్ష్యం..** విద్యావ్యవస్థలో మార్పు రావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. నేను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చేసినప్పుడు చాలా సులభంగా ఉండేది. విద్యాశాఖలో ఆ విధంగా చేయలేం. విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది భాగస్వామ్యం కావాలి. ఒక ఎకోసిస్టమ్ ను నిర్మించాలి. విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాలనేది నా డ్రీమ్. ప్రజాప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువస్తున్నాం. ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్, గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమలు వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటి క్లస్టర్లను ఏర్పాటుచేస్తున్నాం. జీవితంలో ఏదైనా సాధించాలంటే యువత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

**కరిక్యులమ్ ను ప్రక్షాళన చేస్తున్నాం..** రాష్ట్రంలో కియా, హీరో మోటార్స్ వంటి కంపెనీలు వచ్చాయి. త్వరలో మరిన్ని కంపెనీలు రాబోతున్నాయి. ఆటోమోటివ్ రంగంలో అనేక పరిశ్రమలను తీసుకువచ్చాం. ఫిజిక్స్, మెటీరియల్ సైన్సెస్, స్పేస్, థర్మోడైనమిక్స్ వంటి సబ్జెక్టులపైనా దృష్టిసారించాలి. దేశంలో ఐఐటీ, ఎన్ఐటీలు చాలా బలంగా ఉన్నాయి. ఎందుకంటే ఆయా కాలేజీల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉంది. రాష్ట్రంలో కూడా ఉన్నత విద్య బలోపేతానికి కృషిచేస్తున్నాం. టీచర్లు, విద్యార్థులు ఎంత మంది ఉన్నారో తెలియని పరిస్థితి. వీటన్నింటినీ డిజిటైజ్ చేస్తున్నాం. హాజరును సమీక్షిస్తున్నాం. రీసెర్చ్ పైనా దృష్టిసారిస్తున్నాం. దీర్ఘకాలిక ప్రణాళికలతో పాటు సత్వర ఫలితాల సాధనకు కసరత్తు చేస్తున్నాం. మరోవైపు పరిశ్రమల నిపుణులతో సంప్రదించి కరిక్యులమ్ ను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. మనం నేర్చుకున్నది పరిశ్రమకు దగ్గరగా ఉండాలి. ప్లేస్ మెంట్స్ విషయంలో కూడా ప్రతి యూనివర్సిటీకి కీ ఫెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు(కేపీఐ) తీసుకువస్తున్నాం.

---

**మహారాజశ్రీ విజయవాడ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో**

ఓ.ఎస్.నెంబర్. 1311 / 2022

బిట్వీన్ :

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ, రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ. ------వాది

మరియు

అశోక్ కుమార్ వేముల, S/o. వేముల సుబ్బారావు, హిందూ నివాసం : డోర్ నెం. 7-2-231/164ఎ, 1వ లైను, దీన దీవి కాలనీ, లుథ్రన్ చర్చి వెనుక వైపు, వి.ఆర్.పురం, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. ------ప్రతివాది

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాది దావా సమన్లు అందజేయు నిమిత్తం ది. 21-09-2026 వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం. 10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

**(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారం)**

**వాయిదా తేదీ : 21-09-2026**

ఇట్లు

**కునుకు రాజశేఖర్**

వాది తరపు అడ్వకేట్

గాంధీనగర్, విజయవాడ-520003

---

**మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో**

OS No : 2438 / 2023

Between:

బి.కేశవరావు -----వాది

మరియు

గంపా నాగ కోటేశ్వరరావు తండ్రి : వెంకట నారాయణరావు డోర్ నెం : 6-24, తాడేపల్లి గ్రామము, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా -----ప్రతివాది

పై నెంబరు దావా వాది మీపై రూ॥ 12,08,000/-లకు (అక్షరాల పన్నెండు లక్షల ఎనిమిది వేల రూపాయిలు) మరియు వడ్డీ ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు పై కోర్టు లో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తం ది. 15-09-2026న ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)**

**వాయిదా తేదీ : 15-9-2026**

ఇట్లు

**పోలుకొండ రమేష్**

వాది తరుపున న్యాయవాది

కృష్ణలంక, విజయవాడ

సెల్ : 9441734777

---

IN THE COURT OF I ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) VIJAYAWADA

O.S.NO.1610 / 2022

Between :

M/s Lakshmi Finance Pvt Ltd Rep td by Authorized Person G.Suresh --------Plaintiff

AND

1. Ganeswarapu Ranjith Kumar
2. Bharathula Venkata Subrahmanyam --------Defendants

To

ప్రతివాది నెం :2

Bharathula Venkata Subrahmanyam, S/o Koteswara Sarma, Hindu, Aged 49 Years R/o D.No.10-62 Sairam Bazar, Near Current Office Gannavaram Village & Mandal, Krishna District - 521 101 Cell No.9989384018

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో రెండవ ప్రతివాదికి వాది పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టు నందు ది. 16-09-2026వ తేదీన ఉదయం గం॥ 10.30ని॥లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

**వాయిదా తేదీ : 16-09-2026**

ఇట్లు

**I. Venkateswara Rao**, B.com., B.L.,
**I. Vikram Kumar**, B.A., B.L.,
**Advocates**
**# 29-27-66, Suryanarayana Street, Suryaraopet, Vijayawada-520 002.**
**Cell No : 9848150815, 9502368338**

---

## మొక్కలే మానవుడి జీవిత నేస్తాలు

- రాబోయే 20 ఏళ్లలో ఏపీ పచ్చగా కళకళలాడుతుంది
- పిల్లలకు మొక్కలు నాటడం, పెంపకం అలవాటు చేయాలి
- చిలకలూరిపేట ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ స్కూలులో 'వన క్షేమం -- జన క్షేమం' కార్యక్రమంలో మొక్కలు నాటి, ప్రసంగించిన ఏపీ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ కొణిదల నాగబాబు



**చిలకలూరిపేట,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** 'పెద్ద బాలశిక్షలో చెప్పినట్లు... పది బావులు ఒక చెరువులతో సమానం. పది చెరువులు ఒక మంచి నీటి సరస్సుతో సమానం. పది సరస్సులు ఒక బిడ్డతో సమానం. అలాంటి పది మంది ఉత్తమ బిడ్డలతో సమానం ఓ చెట్టు. పర్యావరణంలో వచ్చే మార్పులను, మన జీవన విధానాన్ని, జీవన ప్రమాణాలను పెంచే గొప్ప శక్తి చెట్లకు ఉంద'ని ఏపీ గ్రీన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు అన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం ఇవ్వడానికి సమష్టిగా మొక్కలు నాటి, వాటి సంరక్షణలో పాలు పంచుకుందాం అని పిలుపునిచ్చారు. చిలకలూరి పేటలోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హైస్కూలులో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో 'వన క్షేమం -- జన క్షేమం' కార్యక్రమంలో భాగంగా నాగబాబు ఆధ్వర్యంలో స్కూలు పిల్లల సమక్షంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాగబాబు మాట్లాడుతూ "సమాజానికి ఏదైనా చేయాలనే తపతో మొక్కలను పెంచడం, వాటి వల్ల వచ్చే ప్రయోజనాలను చిన్నారులకు ఎన్నో విషయాలు చెప్పేవాడిని. నా మీద నమ్మకంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తూ రాష్ట్రం పచ్చగా కళకళలాడేలా చేయాలన్నదే నా లక్ష్యం. బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి అధికారిక కార్యక్రమం చిన్నారులతో చేయడం ఆనందంగా ఉంది.

**చెట్టులనేది మన జీవితంలో భాగం కావాలి..** ఇల్లు నచ్చకపోతే వేరు ఇంటికి వెళ్లిపోతాం. ఓ ఊరు నచ్చకపోతే వేరే ఊరికి వెళ్లిపోతాం. అది నచ్చకపోతే దేశం విడిచి వెళ్లేందుకు అవకాశం ఉంది. కానీ మొత్తం ప్రపంచమే నాశనం అయితే మానవాళికి మరో చోటు లేదు. గ్రహం లేదు. మనం ఇక్కడే ఉండాలి. ఉంటున్న చోటునే అందంగా, స్వచ్ఛంగా చేసుకోవాలి. దానికి మనమంతా కృషి చేయాలి.

## సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఉద్యోగ నేతలతో భేటి

### -రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రి అనగాని



**అమరావతి,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఉద్యోగ సంఘ నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తానని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ కలిసి తమ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రవీంద్రరాజు రెవిన్యూ మంత్రి కి ఉద్యోగుల సమస్యలను వివరించారు. ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న రెవిన్యూ ఉద్యోగుల సమస్యలపై వెంటనే చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏ, విఆర్ఓ, సర్వేర్లు, రెవెన్యూ శాఖలో వివిధ కేడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే అనేకసార్లు మీ దృష్టికి తీసుకువచ్చామన్నారు. గతంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యలకు ఎటువంటి పరిష్కారం లభించలేదన్నారు. దీంతో వీఆర్ఏలు, వీఆర్వోలు, సర్వేర్లు రెవెన్యూ సిబ్బంది అందరూ ఆందోళన చెందుతున్నారన్నారు.

## రేమల్లెలో నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలో మాజీ రాజ్యసభ సభ్యుడు, చైతన్య రథసారథి, స్వర్గీయ నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నందమూరి హరికృష్ణ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఆయన అందించిన ప్రోత్సాహం, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లూరు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ, యూనిట్ ఇన్‌చార్జి గుడివాడ విజయానంద్, పాలడుగు శ్రీకృష్ణారావు, మండల పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి కొనకల దుర్గారావు, నాయకులు దోనవల్లి వెంకటేశ్వరరావు, కలపాల రాధాకృష్ణ, యనమదల శ్రీనివాసరావు, తిరువీధుల మరియదాసు, బాణవతుల ఆదియ్య, యనమదల రామబ్రహ్మయ్య, సోదిమెళ్ళ రాజబాబు, యోసోభు, శేషు, మాళవతు వెంకటేశ్వరరావు, వడ్లపట్ల రాంబాబు, నాగులపల్లి జగన్మోహనరావు, దండమూడి బాలకృష్ణ, పర్వతనేని వెంకటేశ్వరరావు, తొమ్మండ్రు కనకరావు, మెరుగు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసీ సభ విజయవంతం కావటంతో రాజకీయ ఊహలకు పదును పెట్టిన : ఎమ్మెల్యే కొలికపూడి మార్క్ రాజకీయం





**తిరువూరు,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ మహాసభ అఖండ విజయం సాధించడంతో తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తన రాజకీయ ప్రత్యర్థి వర్గానికి కొనుక్కు లేకుండా చేశారు.

**బడుగు వర్గాలకు రాజకీయ పునాది..**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అండగా నిలుస్తూ వారి రాజకీయ భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న నేతగా ఎమ్మెల్యే కొలికపూడి ప్రశంసలు అందుకుంటున్నారు. బీసీ గళాన్ని గట్టిగా వినిపిస్తూ, అణగారిన వర్గాలకు పెద్దపీట వేయడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు. జయహో బీసీ విజయవంతం కాకుండా చేయటానికి ప్రత్యర్థం వర్గం ఎన్ని ఆటంకాలు సృష్టించిన ప్రజలు వేలాదిగా తరలిరావడంతో ఎమ్మెల్యే తన మార్కు వేసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సంచలన నిర్ణయానికి ఎమ్మెల్యే సిద్ధమైనట్లు సమాచారం. నియోజకవర్గంలో ఓసీ రిజర్వేషన్ ఉన్న గ్రామాల్లో సైతం బీసీ కాండిడేట్లను పెట్టి గెలిపించి తన చాణక్యం చూపాలని భావిస్తున్నారు.

**అభివృద్ధిని చూసి మాట రాని ప్రతిపక్షం..**

ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు కూడా కనీసం ఆయనను వ్యతిరేకించే సాహసం చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పనితీరుకు ఎదురులేదని, అందుకే ప్రత్యర్థులు వర్గం నోరు మెదపకుండాసైలెంట్ అయిపోయారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు ఎమ్మెల్యే తిరుగులేని వ్యక్తిగా పార్టీలో ఎదుగుతూ నియోజకవర్గంలో తన మార్కు చూపిస్తూ అధిష్టానానికి విధేయుడుగా ఉంటూ చక్కగా తన ప్రత్యర్థులను పక్కన పెడుతూ రాజకీయ చదరంగాన్ని నడుపుతున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

## మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు జరిమానా విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు

**మచిలీపట్నం,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు మంగళవారం నాడు జరిమానా విధించారు. చిలకలపూడి పోలీస్ స్టేషన్ మచిలీపట్నం పోలీస్ స్టేషన్లో వారు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు పట్టుబడ్డారు. వీరిని పోలీసులు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి భూపతిన శ్రీనివాస్ విచారణ జరిపి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున జరిమానా విధించారు. ఇద్దరిలో ఒక వ్యక్తికి రాష్ డ్రైవింగ్ మరియు నెగలిటింగ్ కు మరో 500 రూపాయలు జరిమానా విధించారు.

## పెడన లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..

పాల్గొన్న కాగిత, బండ్రెడ్డి



**పెడన,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం పెడనలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ఉప ముఖ్యమంత్రి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవ పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి పట్ల మరింత శక్తి, ఆయురారోగ్యాలతో పవన్ కళ్యాణ్ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి సత్యనారాయణ నల్లమోతు రఘురామ్ పంచకర్ల సురేష్ జనసేన నాయకులు వికృతి శ్రీనివాస్ (కొరియర్ శ్రీను )గరికిపాటి శివ వరుదు రామకృష్ణ ఊస వెంకయ్య మట్టా శివపావని కూనపరెడ్డి రంగయ్య నాయుడు షఫీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ గురుకులం విద్యార్థినులకు కోలాటం స్టిక్స్ బహుకరణ

–16జతలు కోలాటం స్టిక్స్ పంపిణీ చేసిన మయూరి శ్యామ్ యాదవ్





**గూడూరు, సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** గూడూరు 2వ పట్టణంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాల (బాలికలు) విద్యార్థినులకు శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్, తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు జీవన్ దాన్ అవయవదాన్ డోనార్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ 16 జతల కోలాటం స్టిక్స్ ను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ – విద్యతో పాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల విద్యార్థులలో బెరుకుతనం పోయి, భవిష్యత్తులో ఉన్నత చదువులు మరియు ఉద్యోగాలలో పర్సనాలిటీ డెవలప్ మెంట్ కు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కృష్ణ దర్శనం పోటీలలో చక్కగా ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్ కె.వి. రజని కుమారి మాట్లాడుతూ – పిల్లలు క్రమశిక్షణతో విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటే భవిష్యత్తులో ధైర్యంగా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావణ్య ,పిఈటి నాగూరమ్మ, పద్మ , చంద్ర , వనమ్మ , లలిత , రమణమ్మ , రాజేశ్వరి , కల్పన , నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## వందే గో భారతి జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుకొండ రామచంద్రరావు



**విస్సన్నపేట,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** చెరువులు వాగులు డొంక మిగులు స్థలాలలో నివసిస్తున్న వేద కుటుంబాలకు పట్టాలివ్వాలని ప్రభుత్వ రుణాలు అందించాలని తాను కొంతకాలంగా దీనిపై అధ్యయనం చేయడం జరిగిందని వందే గోభారతి జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రామచంద్ర రావు అన్నారు. నేను కన్న కలలకు ఇంత కాలానికి వాస్తవ రూపం వచ్చిందని, కళా సాకారమైందని,ఆలోచన ఎవరిదైనా పేదల పాలిట కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దశాబ్దాలుగా చెరువులు వాగులు వంకలు, నదులు వాటి పరివాహక ప్రాంతాలలో తాత్కాలిక ఇంటి నిర్మాణాలు చేసుకొని చేసుకొని జీవిస్తున్న వారికి ప్రభుత్వ పరంగా పటాలు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వ అధికారులు అర్హులందరికీ న్యాయం చేయాలని ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా రుణాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి కావాలి, విధ్వంసం కాదు




**కాకినాడ,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక అశోక్ నగర్ ఆదిత్య పాఠశాల 8, 9, 10 తరగతుల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకొచ్చారు. "అభివృద్ధి ధర ఆ మూల్యం చెల్లించేందుకు సిద్ధమేనా?" అనే సందేశంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేపాల్లో ఇటీవల సంభవించిన వరదల నేపథ్యంలో, ప్రకృతిని గౌరవించాల్సిన బాధ్యతను విద్యార్థులు ప్రజలకు వివరించారు. నదులు, పర్వతాలు, అడవులు, చెరువులు, జల వనరులకు తగిన స్థానం కల్పించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. నదుల సమీపంలో అనవసర నిర్మాణాలు, భారీ ఆనకట్టలు, జలవిద్యుత్ ప్రాజెక్టుల విషయంలో పర్యావరణం మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. "అభివృద్ధి అవసరం విధ్వంసం కాదు" అనే సందేశాన్ని మానవహారం, ప్రార్థన, నాటికలు, ప్లకార్డులు మరియు ప్రజా అవగాహన కార్యక్రమాల ద్వారా చాటిచెప్పారు. అవసరం లేని వినియోగం మరియు వ్యర్థాలను ముందుగా తగ్గించాలని పిలుపునిచ్చారు. ప్రకృతికి అనుగుణంగా, భవిష్యత్ తరాల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతమైన అభివృద్ధి జరగాలని విద్యార్థులు పేర్కొన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపాల్ విద్య తెలిపారు. విద్యార్థులతో పాటు పాఠశాల సిబ్బంది మరియు ప్రిన్సిపాల్ విద్య కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. విలువలతో కూడిన విద్యను విద్యార్థుల్లో పెంపొందించేందుకు నిరంతరం సహకరిస్తున్న ఆదిత్య పాఠశాల యాజమాన్యానికి పాఠశాల కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సహకరించిన శాంతిభద్రతలశాఖ, ట్రాఫిక??శఖ, సబ్–డివిజనల్ అధికారి మరియు మీడియా ప్రతినిధులకు పాఠశాల హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది.

## శతాధిక వృద్ధురాలు కన్నుమూత



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కొఠారి సీతరావమ్మ (102 సంవత్సరాలు) బుధవారం వృద్ధాప్య సమస్యలతో కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా వయోభారంతో కూడిన అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, తన చిన్న కుమార్తె స్వగృహంలోనే తుది శ్వాస విడిచారు.ఒక శతాబ్ద కాలానికి పైగా సుదీర్ఘ జీవనం సాగించిన ఆమె, గ్రామంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు.మూడు తరాల పిల్లలను, మనవలను, మునిమనవలను కళ్లారా చూసుకున్న ఆమె మరణం స్థానికులను తీవ్రంగా కలచివేసింది.ఆమె మృతి పట్ల అనిగండ్లపాడు గ్రామ రాజకీయ నాయకులు,ప్రముఖులు, బంధుమిత్రులు తీవ్ర సంతాపాన్ని ప్రకటించి, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కృత్తివెన్ను శివాలయంలో ప్రత్యేక పూజలు...

పాల్గొన్న జనసేన నాయకులు...



**కృత్తివెన్ను,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద బుధవారం శ్రీ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరు మీదగా అభిషేకము మీద పూజలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కూనసాని నాగబాబు. కృత్తివెన్ను జనసేన మండల పార్టీ అధ్యక్షులు తిరుమణి రామాంజనేయులు. శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త బాడిత నాగబాబు ఈద ప్రదీప్ కొప్పినేని నరసింహస్వామి జనసేన వీర మహిళ తమ్ము నాని కుమారి వాలిశెట్టి సర్వేశ్వరావు కాజా మణికంఠ. తెలగంచిట్టి ఏడుకొండలు కొప్పినేని శేషు పులగం శ్రీను పితాని సురేష్ కృత్తివెన్ను మండల జనసేన నాయకులు కార్యకర్తలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు..

## కొబ్బరితో అదనపు ఆదాయానికి బాటలు





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని పురస్కరించుకుని కొబ్బరి అభివృద్ధి బోర్డు, కృష్ణా జిల్లా ఉద్యానశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం అత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరి సాగు విస్తరణ, దిగుబడుల పెంపు, పాత తోటల పునరుద్ధరణ, అంతర పంటల సాగు, బీమా పథకాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు పంటల ఎంపికలో మార్పులు చేసుకోవాలని సూచించారు. కొబ్బరి సాగుతో స్థిరమైన ఆదాయం పొందడంతో పాటు కొబ్బరి నీరు, నూనె, పాలు, కొప్రా, పీచు తదితర విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. జిల్లా ఉద్యానశాఖాధికారి శ్రీమతి జె. జ్యోతి మాట్లాడుతూ జిల్లాలో 233 హెక్టార్లలో కొత్త కొబ్బరి తోటలు ఏర్పాటు చేసి రూ.37.89 లక్షల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. పాత తోటల పునరుద్ధరణకు 84 హెక్టార్లలో రూ.21.52 లక్షలు, ఉత్పాదకత పెంపు కార్యక్రమంలో 160 హెక్టార్లకు రూ.33.35 లక్షల విలువైన ఇన్‌పుట్లు అందించినట్లు వివరించారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు అధికారులు, ఉద్యాన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు ఆధునిక సాగు పద్ధతులు, అధిక దిగుబడినిచ్చే రకాలు, పథకాలు, సబ్సిడీలు, బీమా తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలు, రైతు సంఘాల నాయకులు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు చెందిన కొబ్బరి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుడికి ఘన సత్కారం



**కృత్తివెన్ను,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని గ్రామీణ ప్రాథమిక వైద్యుడు దాసరి కాంతారావును కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. లక్ష్మీపురం రంగా సెంటర్లో ఈ సన్మాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. లక్ష్మీపురం, లోసరి గ్రామాల పరిసర ప్రాంత ప్రజలకు 35 సంవత్సరాలు గా వైద్య సేవలు అందిస్తున్నారని అభినందించారు. వైద్యం అందుబాటుల లేని గ్రామీణ ప్రాంతంలో రాత్రి, పగలు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బాల శేషు, పాలపర్తి తాతాజీ, కొప్పర్తి ఓంకార్, పాలపర్తి ప్రకాష్, కొప్పర్తి బాబి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పులూరు ఎస్టీ కాలనీలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు..

చీరలు దుప్పట్లు పంపిణీ...



**కృత్తివెన్ను,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి గ్రామపంచాయతీ ఉప్పులూరు ఎస్టీ కాలనీ బుధవారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు చీరలు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన గరికిపాటి శివ కే చిన్న పమిడికొండ ఏడుకొండలు చిలకలపూడి పాపారావు తదితరులు పాల్గొన్నారు

## జననేత వర్ధంతి కార్యక్రమం పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ



**విస్సన్నపేట,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో బి జె ఆర్ నగర్ నందు లాగు రాహేల్ ఫిలిప్ గృహ ప్రాంగణంలో ఆధ్వర్యంలో జననేత వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా 200 మందికి దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్, మహానేత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, నరేడ్ల వీరారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు జిల్లా నాయకులు శిరసాని ప్రకాష్ పల్లెపాశీ లక్ష్మయ్య మేకల రవి పిల్లి రాజేష్ డాక్టర్ దాస్ వైసిపి యువ నేతలు ప్రదీప్ కుమార్ ప్రవీణ్ కుమార్ కోట శ్రీను తదితరులు పాల్గొన్నారు. తొలుత జననేత చిత్రపటానికి పూలదండలు వేసే నివాళులర్పించారు.

## పెడనలో మహానేత రాజన్న వర్ధంతి



**పెడన,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి మంగళవారం నాడు పెడనలోని వైసీపీ కార్యాలయం లో జరిగింది. ముందుగా నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పాల రాము వై ఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో వై ఎస్ విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ సంగా మధు జడ్పీటీసీ మైలా రత్నకుమారి పిన్నింటి మహేష్ సీనియర్ నాయకులు జన్ను నాగమల్లేశ్వరావు వన్నెం రెడ్డి మహంకాలరావు మాదాసు బాబురావు తో పాటు గరికపాటి రామానాయుడు బుంగ శ్రీను రాజులపాటి అచ్యుతరావు బొడ్డు శ్యామలాదేవి కటకం ప్రసాద్ బళ్ళ గంగయ్య ఖాజా బందారు మల్లి జన్యావుల ఝాన్సీ రౌతుల ప్రసాద్ తిరుమని శ్రీనివాస్ తాతా బ్రహ్మ విష్ణు ఉమా మహేశ్వరావుసిరివెళ్ల జయేష్ కోమట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు ముచ్చెర్లలో బెల్ట్ షాపులపై దాడి



**పెడన,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ విజయవాడ ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ముచ్చర్ల చెన్నూరు లో నిర్వహించుచున్న బెల్టుషాపుల పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 64 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొన్నారు. నిధితులు మోటెపల్లి సుభాష్ చంద్రబోస్ ఉమ్మిడిశెట్టి మంగతాయారులను అరెస్టు చేసారు.. ఈ దాడులలో సిబ్బంది జి ఆనంద్ సబ్ ఇన్స్పెక్టర్ మోకా వసంత్‌రావు ఆంజనేయులు వాకాలరావు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు

## తెలుగు భాషా పండితుడు కొప్పాడ శ్రీనివాసరావు సన్మానించిన... కొప్పినీడి సూర్యప్రకాశరావు..



**కృత్తివెన్ను,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాళ్ళరేవు నందు తెలుగు భాషా పండితుడు కొప్పాడ శ్రీనివాసరావును యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్యప్రకాష్ ఘనంగా సన్మానించారు. అరవిరిసిన మొగ్గలు అనే పద్య సంకలనాన్ని రచించి నందుకుగాను ఆయనను అభినందిస్తూ దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ కొప్పాడ శ్రీనివాసరావు మరిన్ని రచనలు చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని డి రాజ్యలక్ష్మి గూడవల్లి చంద్రమోహన్ వీరంకి శ్రీనివాసరావు మారగాని ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## 52వ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్
## తెలంగాణ వాటర్ పోలో జట్టు కెప్టెన్‌గా లింగమనేని అనిరుధ్
### ఇండోర్‌లో సెప్టెంబర్ 7 నుంచి 12 వరకు పోటీలు



హైదరాబాద్ :సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) 52వ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్‌షిప్ -- 2026 లో వాటర్ పోలో విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న జట్టును ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో గల ×ణూ స్విమ్మింగ్ పూల్, పిప్లియాహానా స్క్వేర్ వేదికగా సెప్టెంబర్ 7 నుంచి 12వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి. తెలంగాణ వాటర్ పోలో జట్టులో మొత్తం 15 మంది క్రీడాకారులు చోటు దక్కించుకున్నారు. లింగమనేని అనిరుధ్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.తెలంగాణ జట్టు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

**తెలంగాణ జట్టు సభ్యులు వీరే** లింగమనేని అనిరుధ్ -- కెప్టెన్ .అరవింద్ రేషమ్ బి. అక్షజ్ బండ్ల అద్వైత్, కటుకోజ్వాల భువన్,మద్ది మోహన్ దుర్గ ,మధునాల అభినవ్,ఎండీ అజాన్ ,మహ్మద్ అబ్దుర్ రహ్మాన్ సిద్ధిఖీ,సోమాన్ను బాస ,ప్రదివ్ కడాలి,శ్రేయస్ మాధవరమ్,శ్రేయస్ రెడ్డి గాలి,శ్రీ అఖిల్ చారి విష్ణురోజు,స్వరన్ కంకణాల

## ప్రతి కాలనీ అభివృద్ధికి అండగా నిలుస్తా.

**-మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి అండగా ఉంటామని మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. హెచ్ఎంటీ స్వర్ణపురి, శ్రీ సాయినగర్ కాలనీలకు చెందిన వాసులు కాలనీల్లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శ్రీకాంత్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ త్వరలోనే ఆయా కాలనీల్లో పర్యటించి సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు దేవేందర్‌రావు, మాధవరం గోపాల్‌రావు,మురళి, లక్ష్మీనారాయణ,కరిముల్లా,శ్రీకాంత్ చౌదరి, వెంకటరమణ, ప్రశాంత్‌రెడ్డి,రాజారెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ):**సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేష్‌ను శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీపీ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

## కరెంట్ షాక్ కు గురై గుర్తు తెలియని వ్యక్తి మృతి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విద్యుదాఘాతానికి గురై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిక్‌నగర్ రోడ్ నంబర్--10లోని ప్రభుత్వ పార్కు వెనుక ట్రాన్స్‌ఫార్మర్ వద్ద బుధవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో కరెంట్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతుడి వయసు సుమారు 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉంటుందని తెలిపారు. బ్రౌన్ రంగు షర్టు, గ్రీన్ రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## ఇస్కాన్ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్2(వార్తా ప్రభ):**శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని కూకట్ పల్లి సప్తగిరి కాలనీ లోని ఇస్కాన్ దేవాలయంలో ఈనెల నాలుగవ తేదీన చిన్నారులకు శ్రీకృష్ణ గోపిక వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ డైరెక్టర్ మహాస్రుంగాదాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇస్కాన్ దేవాలయంలో కొలువుదీరిన రాధాకృష్ణ ఉత్సవమూర్తులకు ఉదయం 5 గంటలకు పంచామృత అభిషేకాలు, హరే కృష్ణ సంకీర్తన నామాలు, తులసి మాల పూజలు, భజనలు దేదీప్యమానంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతంలో భజనలు,సంకీర్తనలు, భగవద్గీత పారాయణం, శ్లోకాలు ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం సామూహిక ఉట్టిగడ్డ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు భక్తులు పెద్ద సంఖ్యలు తరలివచ్చి స్వామి వారి కృప పాతులు కావాలని కోరారు.

# సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేపలగడ్డలోని అబ్దుల్ కలాం కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాల రూపాలు కూడా మారుతున్నాయని, ముఖ్యంగా విద్యార్థులు, యువత సోషల్ మీడియా, ఆన్‌లైన్ సేవలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టడం, నకిలీ పోలీస్ లేదా ప్రభుత్వ అధికారులుగా పరిచయం చేసుకోవడం, పెట్టుబడులపై అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేయడం, నకిలీ యాప్‌లు, లింకుల ద్వారా డబ్బులు కాజేయడం వంటి మోసాలకు సైబర్ నెరగాళ్లు పాల్పడుతున్నారని వివరించారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు, పాస్‌వర్డ్‌లు, ఓటిపిలు తదితర సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తులతో చాటింగ్ చేయడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వల్ల ఫొటో మార్ఫింగ్, ఆన్‌లైన్ వేధింపులు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలియజేశారు మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఎస్పీ విద్యార్థులతో నేరుగా ఇంటరాక్ట్ అవుతూ ప్రశ్నోత్తర కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానాలు అందిస్తూ సైబర్ నేరాలు, సోషల్ మీడియా, డ్రగ్స్, పోక్సో, వ్యక్తిగత భద్రత తదితర అంశాలపై మరింత అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సీఐ ఆర్ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణారెడ్డి, జుబేదాబేగం, కళ్యాణి, రమాదేవి, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో భారీ ధర్నా
- 1000 రోజులు గడిచినా అమలుకు నోచుకోని హామీలు: కుంట సిద్దిరాములు ఆగ్రహం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2, (వార్తాప్రభ) :** అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి, 1000 రోజులు గడిచినా ఏ ఒక్క హామీని నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా కుత్బుల్లాపూర్‌లో భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు కుంట సిద్దిరాములు, బూరుగు బావి సత్యనారాయణ, మహిళా నాయకురాలు శ్రీదేవి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిందని నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు బీఆర్ఎస్ నాయకుడు కుంట సిద్దిరాములు సమాధానమిచ్చారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఏ ఇతర సంక్షేమ హామీని కూడా ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాపక్షాన నిలబడి పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోకుండా తక్షణమే ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన గణేష్ ఉత్సవ సమితి,అధికారులు

### దుండిగల్ సర్కిల్ పరిధిలోని పలు చెరువులను సందర్శించిన బృందం
### భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన



**దుండిగల్, సెప్టెంబర్ 2, (వార్తాప్రభ) :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆదేశాల మేరకు దుండిగల్ సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాల చెరువులను ఉత్సవ సమితి ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సందర్శించారు. దుండిగల్, బౌరంపేట్, గాగిల్లాపూర్, డి.పోచంపల్లి, శంభీపూర్ గ్రామాలలోని ప్రధాన నిమజ్జన చెరువుల వద్ద భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. వినాయక నిమజ్జనానికి (ఇమ్మర్షన్ కోసం) వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా బయో టాయిలెట్లు, రక్షిత తాగునీటి వసతి, విద్యుత్ దీపాలు (ఫోకస్ లైట్లు) ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నిమజ్జన మార్గాల్లో ఉన్న గుంతల రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని లా అండ్ ఆర్డర్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, శానిటేషన్, విద్యుత్ (ఎలక్ట్రికల్), జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్) అధికారులతో సమన్వయ చర్చలు జరిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ పీసరి కృష్ణారెడ్డి, దుండిగల్ డిప్యూటీ కమిషనర్ వెంకట మణికరణ్, ఈఈ, డీఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్, దుండిగల్ సీఐ బాల్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ నర్సింహా, శానిటేషన్ అధికారి సాత్విక్ పాల్గొన్నారు. వీరితో పాటు ఉత్సవ సమితి కో కన్వీనర్ క్యాసారం రాజు, దుండిగల్ ఇన్‌ఛార్జ్ తురాయి భానుగౌడ్, గాగిల్లాపూర్ ఇన్‌ఛార్జ్ నవీన్ కుమార్, విష్ణు, కళ్యాణ్, యాదగిరి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు





**జవహర్‌నగర్, సెప్టెంబర్ 2(వార్తా ప్రభ)**కీసర సర్కిల్‌జవహర్‌నగర్ డివిజన్ మరియు చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి కి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్, చంద్రపురి కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారింగుల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కల్లేపల్లి సదానంద్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు మాట్ల వినయ్,మాజీ కార్పొరేటర్లు గొడుగు వేను, సాయి, మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఅనంతలక్ష్మి, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, వీర్ల భుజంగం, నాయకం భాస్కర్,కనేబోయిన రాజు యాదవ్,బొబ్బిలి మంజుల,విజయరాయ్, రజిత గోపాల్,గండి సునీత, రేసు లక్ష్మి, గజ్వేల్ శంకర్, అజిత్ సోమేశ్,కిరణ్, శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్ కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ప్రజా నాయకుడని, ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలతో ఉద్రిక్తత





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ):**మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూ హాఫీజ్‌పేట్ సుభాష్‌చంద్రబోస్ నగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలతో ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టడంతో స్థానికులు, బాధితులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. తమ నిర్మాణాలను కూల్చవద్దంటూ అధికారులను వేడుకున్నారు. కూల్చివేతలను నిలిపివేసి తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని పర్యవేక్షించారు.

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 2 (వార్తాప్రభ):**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నా యకుడు,తెలంగాణ ఉద్యమ కారుడు చిర్రా రవీందర్ యాదవ్ తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని కేటీఆర్ సూచించినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు.

## దీనబంధు కాలనీలో వైఎస్ఆర్ కు ఘన నివాళి



**కూకట్ పల్లి,సెప్టెంబర్2(వార్తా ప్రభ):**ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ దీనబంధు కాలనీ చౌరస్తా వద్ద అశోక్ దుత్తలూరి ఆధ్వర్యంలో జన హృదయ నేత ప్రియతమ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు చేపట్టిన సంక్షేమ పథకాలు వ్యవసాయం, సాగునీరు, విద్యా,వైద్యం,మౌలిక వస్త్ర,రంగాలలో తీసుకున్న నిర్ణయాలు చరిత్ర లో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూషణం, దశారత్, కోండారెడ్డి,యాదగిరి, శ్రీనివాస్,క్రిష్ణ,మందుల శివ, పరుసురాం,మల్లేష్, తదితరులు పాల్గోన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి కొత్తగూడెం న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన జబ్బా సాగర్ , జాతోత్ సురేష్ వ్యక్తులపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులకు సంబంధించి కొత్తగూడెం 2వ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి రవికుమార్ విచారణ జరిపి, ఇద్దరు నిందితులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్, ఐ, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# సంపాదకీయం

## వైఎస్సార్ లేకుండా 17 ఏళ్ళు...

వైఎస్సార్ అన్న మూడు అక్షరాలు తెలుగు వారి జీవితాలతో ఎంతగానో పెనవేసుకుని పోయాయి. అచ్చంగా మూడు దశాబ్దాల పాటు వైఎస్సార్ కూడా తన రాజకీయ జీవితం ప్రజా రంజకంగా కొనసాగించారు. ఎక్కడ మొదలెట్టారో కానీ సరిగ్గా మూడు దశాబ్దాల తర్వాత యాధృచ్ఛికంగా రాజశేఖరెడ్డి రాజకీయ జీవితం ముగిసింది. ఆయన తరచూ అనే మాట ఒకటి ఉండేది. అరవై ఏళ్ళు వచ్చిన తరువాత రాజకీయాలకు దూరంగా ఉంటాను స్వచ్ఛందంగా పదవీ విరమణ చేస్తాను అని. ఆయన ఏ ముహూర్తాన ఆ మాట అన్నారో కానీ అది అలాగే జరిగిపోయింది. ఆయన అరవై ఏళ్ళ పుట్టిన రోజు జరుపుకున్న రెండు నెలలకే ఈ భువిని వీడి దివికి పయనం అయ్యారు. ఆ రోజు సెప్టెంబర్ 2. ఇక 2009 సంవత్సరం. అది తెలుగు వారికి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆ రోజున రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ లో హైదరాబాద్ నుంచి చిత్తూరు జిల్లాకు వెళ్ళే క్రమంలో దారిలోనే ప్రమాదం జరిగి దుర్మరణం పాలు అయ్యారు వైఎస్సార్ ఈ లోకం వీడి సరిగ్గా పదిహేడేళ్ళు అవుతోంది. కాలం లెక్కలో ఇది పెద్దగా గణించతగినది కాదు, కానీ మానవ జీవితంలో ఈ పదిహేడేళ్ళు ఎంతో విలువైనవి. ఎంతో ముఖ్యమైనవి. అంతే కాదు కచ్చితంగా ఎంతో సుదీర్ఘమైనవి కూడా అని చెప్పాల్సి ఉంది. అయితే ఇదే కాలం చేసే మాయాజాలంలో ఈ పదిహేడేళ్ళు కూడా కరిగిపోతున్నాయి. నిన్నా మొన్నా జరిగినట్లుగానే ఆ దుర్ఘటన ఉంది. వైఎస్సార్ మన మధ్య లేదు అని ఎవరూ అనుకోకుండా ఉండలేని పరిస్థితి. అలాగే ఆయన దూరం అయ్యారని తలచుకుని ఆ విషాదాన్ని వీడలేని దుస్థితి. ఇలా రెండు రకాలైన భావజాలంతో సతమతం అవడం వైఎస్సార్ విషయంలోనే జరిగింది. ఎందుకంటే ఆయన మరణం మిగిల్చిన విషాదం మామూలుది కాదు. ప్రతీ కుటుంబంలోనూ తమ వారికి పోగొట్టుకున్నామన్న బాధతో విలవిలలాడిన సందర్భం అది. వైఎస్సార్ మరణ వార్త వినగానే ఎంతో మంది తమ ప్రాణాలను వదిలారు. అలా వందల మంది మరణించడం కూడా ఒక చరిత్ర మిగిల్చిన గుర్తుగానే చూడాలి. నిజానికి చూస్తే 2009 సెప్టెంబర్ 2న ఏమి జరిగింది అన్నది కూడా ఒక్కసారి గతాన్ని నెమరేసుకుంటే పెను విషాదానికి ముందు వైఎస్సార్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. సెప్టెంబర్ 2న ఉదయాన్నే ముఖ్యమంత్రిగా ఆయన దిన చర్య మొదలైంది. చిత్తూరు జిల్లలో రచ్చ బండ కార్యక్రమానికి వైఎస్సార్ వెళ్లాల్సి ఉంది. ఉదయం 8:38 గంటలకు వైఎస్సార్ బేగంపేట విమానాశ్రయం నుండి వైఎస్సార్ ట్విన్ ఇంజన్ బెల్ 430 హెలికాప్టర్‌లో చిత్తూరు జిల్లా నల్లగండ్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనడానికి బయలుదేరారు. ఇక ఆయన వెంట ఐఏఎస్ అధికారులు పి. సుబ్రమణ్యం, కెఎస్. సి రఘువీంద్రనాథ్, పైలట్లు ఎస్. కె భాటియా, ఎంఎస్ రెడ్డి ఉన్నారు. కొంత దూరం హెలికాప్టర్ ప్రయాణించి కర్నూలు దాటిన తర్వాత సమయం సరిగ్గా 9:12 గంటల ప్రాంతంలో చూస్తే హెలికాప్టర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ తో పూర్తిగా సంబంధాలను కోల్పోయింది. అలా 2009 సెప్టెంబర్ 2న ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నల్లమల అడవుల్లో కూలిపోయి ఆయనతో పాటు మరో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఇక ఆ సమయంలో వాతావరణం కూడా ఇబ్బందికరంగా ఉంది. నల్లమల అటవీ ప్రాంతంలో భారీ వర్షంతో పాటు దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. దాంతోనే ఈ పెను ప్రమాదం జరిగింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కనిపించకపోవడం అంటే అది దేశవ్యాప్తంగా కాదు అంతర్జాతీయంగా సంచలనం అయింది. ఆ వెంటనే గాలింపు చర్యలు మొదలయ్యాయి. ఇక ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకల్లా హెలికాప్టర్ అదృశ్యమైనట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది ఆ వెంటనే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సుఖోయ్ విమానాలు ఇస్రో ఉపగ్రహాలు గ్రేహౌండ్స్ దళాలు పెద్ద ఎత్తున గాలింపు చేపట్టాయి. ఆ భారీ కసరత్తు మధ్య మరుసటి రోజు అంటే సెప్టెంబర్ 3న ఉదయానికి కర్నూలుకు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న పావురాల గుట్టపై హెలికాప్టర్ శకలాలు లభ్యమయ్యాయి. వైఎస్సార్ తదితరులు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కొండను బలంగా ఢీకొనడంతో వైఎస్సార్ సహా ఐదుగురు అక్కడికక్కడే మరణించినట్లు రక్షణ దళాలు ధృవీకరించాయి. దాంతో ఉమ్మడి ఏపీ వ్యాప్తంగానే కాదు దేశమంతా శోకతప్త అయింది. వైఎస్సార్ అభిమానులు అయితే తట్టుకోలేక పెద్ద ఎత్తున ప్రాణాలు విడిచారు అయితే వైఎస్సార్ మరణించి ఇన్నేళ్ళు గడుస్తున్నా ఆయన జ్ఞాపకాలు అయితే అలాగే సజీవంగా ఉన్నాయి. ఆయన పాలించినది స్వల్పకాలం అయినా బడుగులకు పేదలకు ఆయన చేసిన మేలుని జనాలు ఇప్పటికీ తలచుకుంటూనే ఉంటారు. ఈ దేశంలోనూ అలాగే ఉమ్మడి ఏపీలో ఎందరో ముఖ్యమంత్రులు పాలించారు. ఎందరో ప్రజాకర్షణ నేతలు కూడా ఏలికలు అయ్యారు. అయితే ఎవరికీ దక్కని ఒక అదృష్టం వైఎస్సార్ కి దక్కింది. ఆయన జనం గుండెలలో శాశ్వతంగా గూడు కట్టుకున్నారు. అందుకే వైఎస్సార్ మరణించి పదిహేడేళ్ళు అంటే అపుడేనా అన్నది వైఎస్సార్ అభిమానులతో పాటు తెలుగు వారి మాట.

# ఇగ్నో జూలై ప్రవేశాలకు గడువు పొడిగింపు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం జులై 2026 సెషన్ కు ఆన్ లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిప్లమా ప్రోగ్రాంలకు దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించినట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.పీ.జి రెండవ సంవత్సరం మరియు డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం చదివే విద్యార్థులు కూడా రీరిజిస్ట్రేషన్ ఫీజును ఆన్ లైన్ ద్వారా సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు.ఇతర వివరాలకు కొత్తపేట లోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా దగ్గరలోని ఇగ్నో అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా ఇతర వివరాలు పొందవచ్చుని తెలియచేసారు.

# బందరు నూతన డీఎస్పీగా ఆవుల శ్రీనివాసరావు




**మచిలీపట్నం సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బందరు డీఎస్పీగా ఆవుల శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.బందరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని, ఫిర్యాదులపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు, బాలికల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు.

# రాజశేఖర్రెడ్డిమైనారిటీలకు 4.రిజర్వేషన్ ప్రదాత

### రాష్ట్ర వైసీపీ మైనార్టీ కార్యదర్శి బాజీ బాబా

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55 డివిజన్ నైజాం గెట్ సెంటర్లోఘనంగా జరిగిన రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకల్లోరాష్ట్రవైఎస్ఆర్సీపీ కార్యదర్శి మైనారిటీ బాజీ బాబా పాల్గొన్నారు.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళు లర్పించి పేదలకు పళ్ళు పంపిణీ చేసినారు. బాజీ బాబా మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తిగా వారి తనయుడు జగన్మోహన్ రెడ్డి పాలన సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు భావించే వారని తెలియజేశారు మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రావుపశ్చిమనియోజకవర్గానికి వందలాది కోట్ల రూపాయలు అభివృద్ధికి ఖర్చుపెట్టిన ఘనత దక్కిందన్నారు.రాజశేఖర్ రెడ్డి పేదలకు ఆరోగ్యశ్రీ 108, 104 గుండె ఆపరేషన్లు ఉచితంగా చేసేవారు పేదలకు కిలో రెండు రూపాయలు బియ్యం ఇచ్చేవారు చదువుకోవటానికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చారు పేదలకు రాజీవ్ గృహ కల్పన జి ప్లస్ త్రీ ఇల్లు సమకూర్చారు విదేశీ విద్య అమలుపరిచారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలుపరిచారు .పేదప్రజలకు200రూపాయల పెన్షన్ అమలుపరిచారు. ఉమ్మడి రాష్ట్రంలో 42 జల యజ్ఞంప్రాజెక్టులనుశంకుస్థాపన చేశారు. ముఖ్యంగా మైనారిటీలకు ఫోర్ పర్సన్ రిజర్వేషన్ అమలుపరిచి చిరస్థాయిగా మైనారిటీల గుండెల్లోస్థానంసంపాదించుకున్నారు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారని గుర్తు చేశారు.మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రపాటి తేజ్ కుమార్ బీసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గొలగాని శ్రీనివాసరావు, రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మహిళా



సెక్రటరీ నాగ పావని, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దేరంగుల వెంకటరమణ, రాష్ట్ర ఎస్సీ సెక్రెటరీ కుంభ నాగేశ్వరరావు, పశ్చిమ నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు బత్తుల పాండు, పశ్చిమ యువజన అధ్యక్షుడు రాజా, జిల్లా యాక్టివ్.కార్యదర్శిమజ్జి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్.వాసా బాబు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ముక్క రమణ, క్షత్రియ సేవా సంఘం అధ్యక్షుడు రాజు రమేష్ కాపు నాయకుడు కర్రీ గౌరీ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు, ఈ న్యూస్ జిల్లా సెక్రెటరీ అహ్మద్ జిల్లా మైనార్టీ సెక్రటరీ, అబ్దుల్ గని, నజీరుద్దీన్ 54వ డివిజన్ బిఎల్ఏ అలీ 55వ డివిజన్ ఎస్సీ అధ్యక్షుడు పల్లె బాబు మైనారిటీ నాయకులు ఖాదర్బాషా అబ్దుల్ సత్తార్ మనికి బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నీతిమంతుడు రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందో పవన్ చూపిస్తున్నారు

### 53వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు పులిచేరి రమేష్ బాబు
### కొత్తపేటలో ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 : (వార్త ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను 53వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు పులిచేరి రమేష్ బాబు ఆధ్వర్యంలో కొత్తపేట కోమల విల్లా సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దారి వెంట వెళ్లే ప్రజలకు కేక్, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళకు మందుల కోసం గొలగాని రవికృష్ణ (అమెరికా) సహకారంతో రూ.2,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పులిచేరి రమేష్ బాబు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ జనసేన పార్టీ స్థాపించకముందు నుంచే ఆయన అభిమాన సంఘాల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహిస్తూ, పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నీతిమంతుడైన నాయకుడు రాజకీయాల్లోకి వస్తే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో పవన్ కల్యాణ్ ద్వారా చూస్తున్నామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా గిరిజన ప్రాంతాల్లో రహదారులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయని, ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతో ప్రజల ముఖాల్లో కొత్త వెలుగు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి నాయకుడిని భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా చేసుకుని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో 53వ డివిజన్‌కు చెందిన జనసేన పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బందర్ రోడ్డుపైగా సాగి ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో అడ్డగిరి పుల్లారావు, మహమ్మద్ నాగూర్ ఖాన్, అద్దాల సాయి ప్రకాష్, శాన్న దుర్గారావు, పిట్ల శంకర్, అమరపు రాజేష్, వెంకటేశ్వరరావుతో పాటు స్థానిక పెద్దలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి సమగ్ర అభివృద్ధికి పూర్తిస్థాయి ప్రణాళికలు

### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
### రూ.1.35 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.ఈ మేరకు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం విస్తృతంగా పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెస్ట్ ఇబ్రహీంపట్నంలో మసీదు ఆవరణలో జండా చెట్టు వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద గంగానమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజల్లో కూడా పాల్గొన్నారు.మొత్తం రూ.1.35 కోట్ల విలువైన అభివృద్ధి పనుల్లో భాగంగా పలు ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి పైప్‌లైన్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల పనులను ప్రారంభించారు.ఇబ్రహీంపట్నం భీమరాజుగుట్టలోని ఆర్టీసీ డిపో వెనుక భాగంలో ఉన్న పులగుంట ప్రాంతంలో రూ.27 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. వినాయకస్వామి గుడి ప్రాంతంలో రూ.28 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో నిర్మించనున్న తారు రోడ్డుకు శంకుస్థాపన చేశారు.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెస్ట్ ఇబ్రహీంపట్నంలో రూ.40 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.తూర్పు ఇబ్రహీంపట్నంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వరకు రూ.20 లక్షల సీఆర్డీఏ నిధులతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను ప్రారంభించారు. అలాగే 13వ వార్డులో రూ.20 లక్షల సీఆర్డీఏ నిధులతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించి మరిన్ని పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి, మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# 44వ డివిజన్‌లో దివంగత మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి కి నివాళులు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** గట్టు వెనక స్థానిక 44వ డివిజన్ పరిధిలో నాలుగు స్తంభాల సెంటర్ వద్ద బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక 44వ డివిజన్ వైసీపీ అధ్యక్షుడు పెద్ది సత్య సాయి బాబా, 39వ డివిజన్ అధ్యక్షుడు సంకా పరమేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొనగళ్ళ విద్యాధరరావు, రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొనగళ్ళ విద్యాధరరావు మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పగానే ప్రతి ఒక్కరికీ ఆయన అందించిన ఉచిత విద్య, వైద్యం గుర్తుకు వస్తాయని కొనియాడారు. పేదవాడికి అత్యవసర సమయాల్లో వైద్యం అందాలన్న సత్సంకల్పంతో ఆయన ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో ఆయన స్థానం చెదరదని అందుకే ఆయన వర్ధంతిని జరుపుకోవడం బాధాకరం అన్నారు.డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ, పశ్చిమ నియోజకవర్గంలో వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రతి చోటా వైఎస్సార్ వర్ధంతిని నిర్వహిస్తున్నామని తెలిపారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దివంగత నేతకు నివాళులు అర్పించారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు రావూరి హరిప్రియ కి అభినందనలు



**చెరుకుపల్లి మండలం సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** చెరుకుపల్లి మండలం పిట్టుకోటిరెడ్డిపాలెం స్కూల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నా హరిప్రియ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించారు. ఈమె విద్యార్థినీ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని తీస్తూ చదువుతోపాటు పాటలు, పద్యాలు సంస్కృత శ్లోకాలు ధారాళంగా చెప్పే విధంగా క్రమశిక్షణ విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నందుకుగాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈమె సేవా భావంతో ఎస్టీ, ఎస్సీ ఏరియాలలో సాయంత్రం జరుగుతున్న బాలవికాస్ కేంద్రాల మాతాజీలకు సలహాలు సూచనలు ఇస్తూ సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా బాలవికాస్ ఉపాధ్యాయ కన్వీనర్ గా వ్యవహరిస్తూ సేవలందిస్తున్నారు. వీరి సేవా దృక్పథం కు పలువురు అభినందనలు తెలియజేస్తూ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైనందుకు వారిని అభినందించారు. ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు చింతల మురళీకృష్ణ రావూరి ఆంజనేయులు తదితరులు అభినందించారు.

# పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55 వ పుట్టినరోజు వేడుకలు భవాని పురం ఎన్డీయే కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. జనసేన పార్టీ నాయకులు , పశ్చిమ నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు షేక్ మధు మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ కొప్పిరెడ్డి ఎస్ ఎన్ మూర్తి హాజరై పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మరియు కూటమి నేతలు, పవన్ కళ్యాణ్ అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు... ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొప్పిరెడ్డి ఎస్ ఎన్ మూర్తి, షేక్ మధు మస్తాన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో ప్రజాసేవ కార్యక్రమాలతో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయన్నారు.మాజీ కార్పొరేటర్ నాగోతి రామారావు, బీజేపీ సీనియర్ నాయకులు దుర్భేసుల హుస్సేన్, జనసేన పార్టీ నేతలు బావిశెట్టి శ్రీనివాస్, గుండాల నాని, మంతాపురం రాజేష్, పొడుగు బాలకృష్ణ, గుండాల అక్షయ్, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శుక్రవారం కబేళాకు సెలవు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జంతువుల వధ, మాంసం విక్రయాలపై నిషేధం విధించినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.శ్రీకృష్ణాష్టమి సందర్భంగా 03-09-2026 (గురువారం) రాత్రి నుండి కబేలాలో ఎటువంటి జంతువులను వధించుటకు అనుమతి లేదని నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపు మటన్ షాపు చేపల మార్కెట్లు తెరుచుటకు అనుమతి లేదని తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా జీవాలను వధించినా, లేదా షాపులను తెరిచి ఉంచినా, ఏ విధమైన మాంసాహారంలను విక్రయించినా, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.నగర ప్రజలు, మాంసం దుకాణాల నిర్వాహకులు, సంబంధిత వ్యాపారులు నగరపాలక సంస్థ ఆదేశాలను పాటించి సహకరించాలని కమిషనర్ ధ్యానచంద్ర విజ్ఞప్తి చేశారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళి



**గన్నవరం, సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక హరిజన వాడ లో దివంగత ముఖ్యమంత్రి తెలుగు వారి గుండెల్లో చెరిగిపోని జ్ఞాపకం సంక్షేమ పథకాల్లో చెరగని సంతకం , మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా హరిజనవాడ లో డా వల్లభనేని వంశీ ఆధ్వర్యంలో యై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

# ధైర్యమే ఆయుధం

బ్రతుకులోన అపజయాలు
గెలుపుకు సోపానాలు
ఉపకరించు సాధనాలు
నేర్పుతాయి పాఠాలు
ఓటమి చూసి భయపడకు
ఎద బాదుకుని ఏడ్వకు
ఎదురించు ధైర్యంతో
జీవించు వినయంతో
రానివ్వు ఏదైనా
చెందవద్దు హైరానా
సమస్యలకు పరిష్కారము
ఉంటుంది ఖచ్చితము
సాహసమే కీలకము
ఉంటేనే జీవితము



చరిత్ర సృష్టించేందుకు
అదే అదే కారణము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,

# కొండపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత**

**ఇంటింటికీ తాగునీటి కోసం రూ.55 కోట్లతో పనులు.**

**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఇంటింటికీ తాగునీరు.. రూ.55 కోట్లతో భారీ ప్రాజెక్టుకొండపల్లి ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇంటింటికీ



తాగునీటి పైప్‌లైన్ సౌకర్యం త్వరలో అందుబాటులోకి రానుందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. జల జీవన్ మిషన్--అమృత్ ఫేజ్-2 కింద కొండపల్లి మున్సిపాలిటీకి సుమారు రూ.55 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.అలాగే తాగునీటి శుద్ధి కోసం అవసరమైన ఫిల్టర్ బెడ్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.గతంలో పురా పథకం కింద ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన ఫిల్టర్ బెడ్ పనులను పూర్తి చేసి, కొండపల్లి మున్సిపాలిటీకి ప్రత్యేకంగా వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.కొండపల్లి మున్సిపాలిటీ తాగునీటి అవసరాలను కేవలం ప్రస్తుత అవసరాలకు మాత్రమే కాకుండా, రాబోయే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్రంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని వసంత కృష్ణప్రసాదు చెప్పారు. కొత్త రిజర్వాయర్లు, ఫిల్టర్ బెడ్, పైప్‌లైన్ వ్యవస్థ తదితర మౌలిక వసతులను దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రజలకు మెరుగైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, సురక్షితమైన తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పిస్తూ కొండపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

## మాజీ ముఖ్య మంత్రి దివంగత వై ఎస్ ఆర్ సేవలు ఆదర్శనీయం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** 43వ డివిజన్ వైసిపి మాజీ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ కి నివాళులు అర్పించారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం 43వ డివిజన్ ఊర్మిళ నగర్‌లో బుధవారం నిర్వహించారు.మాజీ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొనగళ్ళ విద్యాధరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం, పేదలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొనగళ్ళ విద్యాధరరావు మాట్లాడుతూ.. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడి ఆకలి తీర్చిన మహనీయుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రతి నాయకుడు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు .అనంతరం బాపతి కోటిరెడ్డి మాట్లాడుతూ. చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒక వరంగా మారిందని, ఆరోగ్య సమస్యలతో బాధపడే పేదలకు ఆరోగ్యశ్రీ భరోసానిచ్చిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి డి. వీరరాఘవ, డివిజన్ నాయకులు సురాసాని రామిరెడ్డి, అల్లం భవన కుమార్, గట్ల మహేంద్ర, ఏ. కృష్ణారెడ్డి, బాలు, కె. శ్రీనివాసులు, ఎం. సిద్దయ్య మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమానికి ఆద్యుడు వైయస్సార్

**డిసిసి అధ్యక్షుడు బొర్రా కిరణ్**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02 వార్తా ప్రభ ప్రతినిధి) :**సంక్షేమానికి ఆద్యుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్.అపర భగీరథుడు, పేదల పాలిటీ పెన్నిధి వైస్సార్ 17 వ వర్ధంతి సందర్భంగా కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు.బొర్రా కిరణ్ ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ వైస్సార్ సమాజానికి చేసిన సేవలను, ప్రవేశపెట్టిన విప్లవాత్మక ప్రజాసంక్షేమ పథకాలను నాయకులు స్మరించుకున్నారు.ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రుణమాఫీ,జలయజ్ఞం,ఇళ్ల స్థలాల పంపిణీ వంటి పథకాల ద్వారా వైఎస్సార్ పేదల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అక్కల ప్రసాద్, రాగల రాము,చెరుకు ఆనందరావు, లింగరాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు మక్తాపురంలో కలెక్టర్ పర్యటన



**సంగం సెప్టెంబర్ 02 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం మక్తాపురం గ్రామంలో గురువారం నెల్లూరు జిల్లా కలెక్టర్ పల్లెవీక్షణ కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్నట్లు తహశీల్దారు సారంగపాణి తెలిపారు.ఉదయాన్నే సంగంలోని ఐటీఐ విభాగాన్ని తనిఖీ చేసిన అనంతరం కలెక్టర్ మక్తాపురం చేరుకుంటారని చెప్పారు.గ్రామంలో ఉపాధి హామీ పనులు గోకులం షెడ్లు అంగన్‌వాడీ కేంద్రాలు చెత్త సంపద కేంద్రాలను కలెక్టర్ పరిశీలించనున్నట్లు తెలిపారు. అనంతరం పల్లె చావిడి వద్ద ప్రజల నుంచి వినతిపత్రాలు అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు.ఇళ్ల స్థలాలు పింఛన్లు పట్టాదార్ పాస్‌పుస్తకాలు తదితర సమస్యలపై ప్రజలు నేరుగా కలెక్టర్‌ను కలిసి వినతులు అందజేయవచ్చన్నారు.సంగం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా కార్యక్రమానికి హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.



గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో వించేసివున్న శ్రీ మురళి కృష్ణ దేవాలయం రెండోవ వార్షికోత్సవం సందర్భముగా ప్రత్యక పూజలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్

– వార్తా ప్రభ,గన్నవరం

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



**మచిలీపట్నం సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని మచిలీపట్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రైతుల అభ్యున్నతి, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి తన పాలనలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు.మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ వైఎస్సార్ పాలనలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. ముఖ్యంగా నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం, విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి రావడంలో వైఎస్సార్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని, ఆయన ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు.అనంతరం పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా పట్టణంలోని పలు ప్రాంతాల గుండా ఆనందపేటకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో గాదెల్లి డేవిడ్ శామ్యూల్, జక్కుల ఆనంద్ బాబు, గాజులు భగవాన్, షేక్ అచ్చప్ప, షేక్ సిల్వర్ దాదా, మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**జనసేన కార్యకర్తలు నాయకులతో భారీ ర్యాలీ రక్తదానాలు, అన్నదానాలు నిర్వహించిన జనసేన పార్టీ నాయకులు**





**ఆత్మకూరు సెప్టెంబర్ 02 (వార్తాప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తీన్మార్ డప్పులతో బాణాసంచా మోతలతో జన సైనికులు వీర మహిళలు కేరింతల కొడుతూ ఆత్మకూరు పట్టణంలోని సత్రం సెంటర్ నుండి ఎల్.ఆర్.పల్లి నెల్లూరు పాలెం మీదుగా స్థానిక శ్రీధర్ గార్డెన్స్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీధర్ గార్డెన్స్ లో నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాల అనంతరం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో జనసైనికులు రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జనసేన నేత నలిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు జనసైనికులందరికీ పండుగ రోజు అని పేర్కొన్నారు. 2014లో ఆవిర్భవించిన జనసేన పార్టీ నేటి వరకు పుష్కర కాల ప్రస్థానంలో పవన్ కళ్యాణ్ గారు ఎన్నో నిర్బంధాలను అవమానాలను భరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు కోసం ముందడుగు వేశారు. తనతో పాటు జనసైనికులను నడిపించారు.పవన్ కళ్యాణ్ చూపిన బాటలోనే ఆయన స్ఫూర్తితో ఆత్మకూరు నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు నలిశెట్టి శ్రీధర్ జనసైనికులు కలుపుకొని



నియోజకవర్గ ప్రధాన సమస్యలైన చుక్కల భూములు సమస్య సీ.జె.యెఫ్ .స్ భూముల సమస్య పై అలుపెరగని పోరాటం చేశారు. అంతేకాకుండా ఆత్మకూరు మెట్ట ప్రాంత వాసుల చిరకాల కల నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆత్మకూరు మెట్ట ప్రాంతానికి సాగు మరియు తగు నీరు అందించే ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది.ఆత్మకూరు నియోజకవర్గం లోని సహజ వనరులైన ఇసుక మరియు గ్రావెల్ ను యదేచ్ఛగా దోపిడీ చేసిన నాటి వైసిపి ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడ్డారు.ఈ సందర్భంగా ఎన్నో పోలీసులు నిబంధనలను వైసిపి గుండాల దాడులకు వెరవకొండా జనసైనికులు అందరూ సంయుక్తంగా పోరాటం చేశారు. పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి జనసైనికులు అందరూ రేయింబవళ్లు కష్టపడి శ్రమించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ పెద్దపెద్ద పార్టీలే గత వైసిపి ప్రభుత్వ దౌర్జన్యాలకు దాడులకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పుకుంటే వైసిపి నాయకుల దౌర్జన్యాలకు దాడులకు ఎదురొడ్డి కలబడి నిలబడిన దమ్మున్న పార్టీ జనసేన పార్టీ అని పేర్కొన్నారు. మా పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా కూటమి ప్రభుత్వం 15 ఏళ్ల పాటు కలసి పోటీ చేయవలసిన అవసరం ఉందని మా జనసైనికులందరికీ ఆదేశించడం జరిగింది.పవన్ కళ్యాణ్ ఆదేశాలను శిరసా వహిస్తూ జనసైనికులు అందరూ తలవంచుకొని ఎంతో సంయమనముతో ఉన్నారు. జనసైనికుల సంయమనాన్ని చేతకానితనంగా భావించవద్దని కూటమి ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న పార్టీ పెద్దలకు శిరస్సు వంచి నమస్కరిస్తూ నలిశెట్టి శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని తెలుగుదేశం పార్టీ పెద్దలు పెద్దన్నయ్య పాత్ర పోషిస్తూ జనసేన తమ్ముళ్లను కలుపుకొని పోతే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులు తిరిగి విజయ దుందుభి మోగిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొందాం జరిగింది.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు

**పోటాపోటీగా వేడుకలు.**

**జనసేన నాయకులు.. భారీ ర్యాలీలతో సందడి.**



**మచిలీపట్నం సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మచిలీపట్నం నగరంలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మేయర్ పదవి అంశం నేపథ్యంలో జనసేన నాయకులు రెండు వర్గాలుగా విడిపోయిన ఇరువర్గాల వారు పోటాపోటీగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు.బుధవారం ఉదయం బండి రామకృష్ణ ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం కొట్టె వెంకట్రావు ఆధ్వర్యంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ర్యాలీలోనూ భారీ సంఖ్యలో జనసైనికులు, అభిమానులు పాల్గొని సందడి చేశారు.పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాలీలు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. జనసైనికులు కూడా సంయమనం పాటిస్తూ శాంతియుతంగా వేడుకలు నిర్వహించారు.వేడుకల్లో భాగంగా మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, భారీ ఎత్తున భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## సంగం లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**సంగం సెప్టెంబర్ 02 (వార్తప్రభ ప్రతినిధి)** సంగం చెక్‌పోస్ట్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి నాయకులు రఘునాథ్‌రెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్‌మెంట్ జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దేవసహాయం సీనియర్ నాయకులు కంటా బత్తిన రఘునాథ్‌రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సూరి మదన్‌మోహన్ రెడ్డి గుండాల బాలచంద్రారెడ్డి దగ్గుమాటి మధుసూదన్‌రెడ్డి కూరపాటి ప్రసాద్‌రెడ్డి వేణు బాలిరెడ్డి అజయ్‌రెడ్డి జహంగీర్ ప్రకాష్ అంజయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర డాక్టర్ వైయస్సార్

**మాజీ మంత్రి జోగి రమేష్**

**ఇబ్రహీంపట్నంలో వైయస్సార్ వర్ధంతి సందర్భంగా నివాళులు**





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు మాజీమంత్రి వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం వృద్ధులకు పళ్ళు పంపిణీ చేశారు జోగి రమేష్. మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో వైఎస్ఆర్సిపి నేతలు వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జోగి రమేష్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ ఎప్పుడు నిలుచుంటారని అన్నారు. ఆయన దారిలోని వారి కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా సంక్షేమ పాలన అందిస్తారని తప్పకుండా మరోసారి వైసిపి ప్రభుత్వం వస్తుందని తెలిపారు.

## 47వ డివిజన్ లో వై ఎస్ రాజశేఖరరెడ్డి కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం స్థానిక 47 వ డివిజన్ లో సింహాచలం దేవస్థానం మాజీ ట్రస్టీ స్థానిక 45వ డివిజన్ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కూరాకుల నాగ ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ దేవాదాయ శాఖ మంత్రి పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వేలంపల్లి శ్రీనివాస్ పాల్గొని పేదవారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మరియు రాష్ట్ర బీసి ఏపీ వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దేరంగు.వెంకట రమణ ,రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి నన్నం.దుర్గ ,పశ్చిమ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బోయళ్ళ.రాజేష్ ,క్లస్టర్ ఫోర్ ట్రెజరర్ పట్నాల.అప్పన్న ,క్లస్టర్ ఫోర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నమ్మి. సాయి ,సురపల్లి.కోటేశ్వరరావు సావరపు అనీష్ ,రెడపంగు.కుమార్,జిల్లెల్ల దుర్గారావు , ధారా లాజర్ కుంభ నాగేశ్వరరావు జన్ను.మహేష్ నిర్జి గణేష్ , బుజ్జి ,డేవిడ్ ,యర్ర.రాజేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు సెప్టెంబర్ 2 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన మర్రిపాడు బస్టాండ్ సెంటర్లో చిన్న జనసేన ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి 55వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల నలుమూలల నుంచి జనసేన తెలుగుదేశం పార్టీ నేతలు హాజరైనారు మొదటగా బస్టాండ్ సెంటర్లో బాణ సంచాలను పేల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం కేకులు కట్ చేసి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం చిన్న జనసేన టిడిపి తెలుగు యువత నాయకులు వెంకట చౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి వివరించారు.డిప్యూటీ సీఎం ముందస్తు సూచనతో యువతకు స్ఫూర్తిదాయకంగా ప్రజలను అభివృద్ధి పదంలో నడిపించేందుకు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందినందుకు తీసుకుంటా నిర్ణయాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..

**ఇంజనీరింగ్ విద్యార్థులచే భారీ బైక్ ర్యాలీ..**



**ఏలూరు,సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)–** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వట్లూరు సి. ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ వద్ద మల్లేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు , సీనియర్ నాయకులు నారా శేషు హాజరయ్యారు.. కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం భారీ బైక్ ర్యాలీ ని ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, మెగా అభిమానులు పాల్గొన్నారు..

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించినట్లు జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు.బుధవారం జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో సితార సెంటర్ వద్ద పవన్ బర్త్డే వేడుకలు నిర్వహించారు.జనసేన నాయకులు సామినేని ఉదయభాను పెనుగొండ సుబ్బారాయుడు, మండలి రాజేష్,బాడిత శంకర్, ఠాగూర్ అజయ్ వర్మ హాజరై కేక్ కోసి పవన్కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో జనసేన కో కన్వీనర్ కుప్పిరెడ్డి సూర్యనారాయణ మూర్తి , మాజీ కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీ , మరుపిళ్ల రాజేష్, అత్తులూరి పెద్దబాబు, 45వ డివిజన్ నాయకులు సిరిపురం జోషికిరణ్, సంకాబత్తుల దుర్గారావు, పెద్ది రెడ్ల సతీష్ కుమార్, అలివేలు రమేష్ బాబు, మణికొండ సాయి, పాపారావు, నూకరాజు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**కీసర, నాగారం, సెప్టెంబర్, 02(వార్తా ప్రభ):**నాగారం డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఓల్డ్ ఏజ్ హోమ్‌లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు మరియు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

**పాల్గొన్న మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య**



**పెనుగంచిప్రోలు - సెప్టెంబర్ 2( వార్త ప్రభ )**మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.నెట్టెం రఘురామ్ , జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తో కలిసి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.చంద్రబాబు నాయుడు అనుభవం, పరిపాలనా దక్షతకు పవన్ కళ్యాణ్ ప్రజా బలం, యువతలో ఉన్న విశ్వాసం తోడవడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడిందని నెట్టెం రఘురామ్ పేర్కొన్నారు.టీడీపీ--జనసేన--బీజేపీ కూటమి ఐక్యతే రాష్ట్ర ప్రగతికి బలం అని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మరింత వేగంగా పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.పవన్ కళ్యాణ్ కి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని నెట్టెం రఘురామ్ హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.నెట్టెం రఘురామ్ సమక్షంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ చైర్మన్ చుంచు రమేష్ బాబు వెల్ది శ్రీ నివార రావు టీడీపీ నియోజకవర్గ నాయకులు తొండపు జగన్ మోహనరావు. టీడీపీ,జనసేన, బీజేపీ కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో ఘనంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**-అన్నదానం కార్యక్రమం నిర్వహించిన వైస్ ఎమ్ పి పి చాట్ల రాబర్ట్**



రెడ్డిగూడెం సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)):రెడ్డిగూడెంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.రెడ్డిగూడెం మండల వైస్ ఎంపీపీ, ఎన్టీఆర్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి చాట్ల. రాబర్ట్ ఆర్థిక సహాయంతో రెడ్డిగూడెం దళితవాడ తూర్పు గూడెం నందు అభ్యుదయ యువశక్తి సంఘం వారి వృద్ధాశ్రమం లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని అనాధ నిరుపేద వృద్ధులు వికలాంగులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు . ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రాబర్ట్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి వృద్ధాప్య పెన్షన్లు వికలాంగుల పెన్షన్లు ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్తు ఫీజు రీయింబర్మెంట్ జలయజ్ఞం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్రను సంపాదించారని అని అన్నారు. తన సేవలు తన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తప్ప మరెవరు చేయ లేదని, చేయలేరనితెలియజేసారు. ఈ కార్యక్రమంలో.. ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ : చింతరాల కిషోర్, గ్రామ ఎస్సీ సెల్ నాయకులు మల్లాది బాబు , రెడ్డిగూడెం వైఎస్ఆర్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి కుమార్ స్వామి, వైసిపి యువ నాయకులు సింగపోగు. కుమార్ బాబు , అభ్యుదయ యువశక్తి సంఘం అధ్యక్షులు చింతిరాల వెంకటేశ్వరరావు, కోశాధికారి తాళ్లూరు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎస్.పేట లో ఘనంగా 'వైయస్సార్' 17వ వర్ధంతి వేడుకలు



**అనుమసముద్రంపేట సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రమైన ఏ.ఎస్.పేట లోని బస్టాండ్ సెంటర్ నందు దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను ఏ ఎస్ పేట మండల వైఎస్సార్సీపీ నేతలు కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఆత్మకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశముల మేరకు ఏ.ఎస్.పేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ సూచనల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి వెంకట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు తొలుత బస్టాండ్ సెంటర్లోని దివంగత వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహమునకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.తదుపరి వైఎస్ఆర్ చిత్రపటమునకు పూలమాలతో అలంకరించి పూలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని కొనియాడారు.ఈ సందర్భంగా జోహార్ వైఎస్ఆర్ అమర్ రహే వైఎస్ఆర్ అని నినదించినారు వైయస్సార్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన



సాగించి, పేదలు రైతులు మహిళలు విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేత అని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయళ్ల పద్మజా రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని భాష సీనియర్ నాయకులు అంబవరపు కోటి రెడ్డి షేక్ రియాజ్ అహ్మద్ షేక్ జాకీర్ నేలపాటి శ్రీనివాసులు పి ఖాదర్ రహిమాన్ కరిముల్లా ఎస్ వెంకటేశ్వర్ల రెడ్డి వి రంగా రెడ్డి రమణయ్య ముజీర్ కంచర్ల శ్రీనివాసులు బ్రహ్మారెడ్డి షేక్ అబ్దుల్లా వివిధ గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# విజయవాడలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను**

**నగరంలో భారీ ర్యాలీ నిర్వహించిన జనసేన శ్రేణులు.**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడలో డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా హాజరై పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా కార్యక్రమాలకు తరలివెళ్లారు. 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష సురేష్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో సెంట్రల్ ఆంధ్ర జోన్ కో-కన్వీనర్ కొప్పిరెడ్డి సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.పశ్చిమ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీ, మరుపిల్ల రాజేష్, అత్తులూరి పెదబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని పేదలు, రోగులకు పండ్ల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం భారీ బైక్ ర్యాలీగా బందర్ రోడ్డు, బెంజ్ సర్కిల్ మీదుగా పటమట ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకున్నారు. తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో కలిసి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి అమ్మిశెట్టి వాసుతో సమన్వయం చేసుకుంటూ తుమ్మలపల్లి కళాక్షేత్రానికి చేరుకున్నారు.అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను జనసేన శ్రేణులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫతేనగర్ ప్రజల సమస్యలపై ఎంపీ ఈటెల రాజేందర్ ప్రత్యేక దృష్టి

**ఫతేనగర్‌లో నూతన ఎం.ఎస్. స్టెయిర్‌కేస్ పరిశీలన.**

**ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటుకు హామీ**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 2(వార్తాప్రభ):**కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ ప్రజలు గతంలో కూలిపోయిన రైల్వే బ్రిడ్జి స్టెయిర్‌కేస్ సమస్యను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీ, ఫతేనగర్ ఎం.ఎం.టి.ఎస్ రైల్వే స్టేషన్‌లో ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా నూతనంగా ఎం.ఎస్. స్టెయిర్‌కేస్ ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పలు కార్యక్రమాల నిమిత్తం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,నియోజకవర్గ నాయకులతో కలిసి ఫతేనగర్ ఎం.ఎం.టి.ఎస్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన స్టెయిర్‌కేస్‌ను పరిశీలించి, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం స్థానిక ప్రజలు



తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఫతేనగర్ ప్రధాన రహదారిపై విపరీతమైన ట్రాఫిక్ రద్దీ కారణంగా రోడ్డు దాటేందుకు ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయించాలని ఎంపీ ని విజ్ఞప్తి చేశారు.ప్రజల విజ్ఞప్తిపై స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ సంబంధిత అధికారులతో మాట్లాడి, వీలైనంత త్వరగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు అయ్యే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.అదేవిధంగా ఫతేనగర్ స్మశాన వాటికలో సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కూడా స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కూడ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎంపీ ఈటెల రాజేందర్ ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,వాటి పరిష్కారానికి తక్షణమే స్పందిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీజేపీ నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ బిజెపి నాయకులు కంచి మహేందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కృష్ణగౌడ్, సతీష్ గౌడ్, నజీర్, ఉదయ్,హరి ప్రసాద్ మరియు కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ , సామినేని ప్రసాద్ బాబు జన్మదిన వేడుకలు...

**బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు నోట్‌బుక్స్, పెన్నులు స్టీల్ ప్లేట్లు గ్లాసుల పంపిణీ..**



**పెనుగంచిప్రోలు - సెప్టెంబర్ 2( వార్త ప్రభ )** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్, జనసేన యువనాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు ల జన్మదిన వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం స్థానిక జనసేన పార్టీ నాయకులతో కలిసి పెనుగంచిప్రోలు బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో విద్యార్థినుల సౌకర్యార్థం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్నులు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకంలో భోజనం చేసే విద్యార్థినులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందించారు.విద్యార్థినుల



విద్యాభివృద్ధితో పాటు ఆరోగ్యం, పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. విద్యార్థినులకు ఉపయోగకరమైన విద్యా సామగ్రి, భోజన సామగ్రిని అందించడం ద్వారా జన్మదిన వేడుకలను సేవా కార్యక్ర మాలతో నిర్వహించడం సంతోషంగా ఉందని సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, జనసేన సీనియర్ నాయకులు లగడపాటి శంకర్ పెనుగంచిప్రోలు నీటి సంఘం అధ్యక్షులు వై ఎన్ ఆర్ మాస్టర్, మాజీ సొసైటీ చైర్మన్ గింజుపల్లి నరసయ్య, జనసేన నాయకులు కోసూరి ప్రహ్లద్, జగ్గయ్యపేట ఐటీ ఇంచార్జ్ పాల హరికృష్ణ, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పాలకమండలి సభ్యుడు తన్నీరు గోపీనాథ్, దేవస్థానం పాలకమండలి సభ్యురాలు చిలుకూరి శిరీష, మండల స మై ఖ్య మాజీ అధ్యక్షురా లు కాకాని పద్మ , బొమ్మి రాణి, అడపా రమణి , మాజీ సొసైటీ చైర్మన్ నల్లపు నేని వెంకటనారాయణ, వినయ్ సుంకర నాగరాజు, అంగజాల కాశి, పవన్, ఉదయ్, అభి, చిన్న తదితర కార్యకర్తలు వీర మహిళలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మాజీ సీఎం వైఎస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎడ్ల కవిత



**కూకట్ పల్లి, సెప్టెంబర్2(వార్తా ప్రభ):**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకురాలు ఎడ్ల కవిత సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నట్లు తెలిపారు.ప్రజా జీవితంలో మరింత చురుకుగా ముందుకు సాగాలని ఎడ్ల కవిత సతీష్‌ను జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించినట్లు తెలిపారు.ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా ఎడ్ల కవిత సతీష్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం సంతోషంగా ఉందని,ఆయనతో ఆత్మీయంగా మాట్లాడటం మంచి అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో అరుదైన గర్భాశయ శస్త్రచికిత్స విజయవంతం





**తిరుపతి, సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్యా సంచాలకులు, ప్రిన్సిపాల్ డా. జి. రవిప్రభు ఆధ్వర్యంలో, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. ప్రమీలాదేవి పర్యవేక్షణలో అరుదైన గైనకాలజీ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన 43 ఏళ్ల వెంకటమ్మ గత రెండేళ్లుగా దీర్ఘకాలిక గర్భాశయ లోపలి తిరుగుబాటు (క్రానిక్ యుటెరైన్ ఇన్‌వర్షన్) సమస్యతో బాధపడుతూ, తీవ్రమైన రక్తహీనతతో ఆసుపత్రికి వచ్చారు.రోగికి గతంలో పలుమార్లు రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి ఏర్పడగా, శస్త్రచికిత్సకు ముందు ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు మూడు యూనిట్ల రక్తాన్ని ఎక్కించి అవసరమైన వైద్య చికిత్స అందించారు. అనంతరం సమగ్ర పరీక్షలు, వైద్య పరిశోధనలు నిర్వహించి అరుదైన దీర్ఘకాలిక గర్భాశయ లోపలి తిరుగుబాటుగా నిర్ధారించారు.క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను సూపరింటెండెంట్ డా. జి. ప్రమీలాదేవి నేతృత్వంలో డా. ఎస్. భువనేశ్వరి, డా. ఉమాదేవి, డా. లావణ్యలతో కూడిన వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. అనస్థీషియా విభాగాధిపతి డా. టి. పద్మ, ప్రొఫెసర్ డా. విజయభాస్కర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. దొరబాబు తదితరులు కీలక సహకారం అందించారు. స్టాఫ్ నర్స్ శారదతో పాటు నర్సింగ్ సిబ్బంది సేవలు అందించారు.డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఈ ఖరీదైన శస్త్రచికిత్సను రోగికి పూర్తిగా ఉచితంగా అందించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం మెరుగ్గా ఉండి వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారు. అరుదైన కేసును విజయవంతంగా నిర్వహించిన వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని డా. జి. రవిప్రభు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం పేద, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఎంతో ప్రయోజనకరమని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ వర్ల రామయ్య కు శుభాకాంక్షలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఇటీవల శాసనమండలి సభ్యునిగా (ఎమ్మెల్సీ) గా ఎన్నికైన వర్ల రామయ్య కు టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి రామారావు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విద్యాధరపురంలోని వర్ల రామయ్య నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి నూతన పదవీ బాధ్యతలు విజయవంతం కావాలని కోరారు.ఎమ్మెల్సీ వర్ల రామయ్య ప్రజా సేవలో మరిన్ని విజయాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## తిరుపతిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ..

**- పేద కుటుంబాలకు ప్రభుత్వం అండ: జి. నరసింహ యాదవ్**



**తిరుపతి సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి):** తిరుపతి నగరంలోని 2వ, 15వ వార్డుల్లో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ జి. నరసింహ యాదవ్ ముఖ్యంగా పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మొత్తాలను అందజేశారు. ఆయనతో పాటు గోల్ల సుదర్శన్ యాదవ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జి. నరసింహ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన వర్గాలకు సామాజిక భద్రత కల్పించేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందిస్తోందన్నారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలనే లక్ష్యంతో సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన సూచించారు.గోల్ల సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ, పింఛన్ల పంపిణీ ద్వారా పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మ, రాష్ట్ర హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొన్నారు.

# గుడివాడలో పండగ వాతావరణంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు






సందడి చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలు.. పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి జనసైనికుల్లో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే రాము.. బూరగడ్డ శ్రీకాంత్ భారీ ర్యాలీ నుంచి ఐఎంఏ హాల్‌లో కుట్టు మిషన్ల పంపిణీ.. ఆఫీసర్స్ క్లబ్‌లో సందు పవన్, కుమ్మరి చెరువు వద్ద త్రినాథ్, పెద ఎరుకపాడులో బుజ్జి వేడుకల్లో ఎమ్మెల్యే హాజరు..



**గుడివాడ,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో పండగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి జనసేన శ్రేణులు, అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు.

**బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..** గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది జనసైనికులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ఐఎంఏ హాల్ వరకు సాగిన ర్యాలీ జనసేన నినాదాలతో హోరెత్తింది. ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అభిమానులతో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

**టిడిపి నాయకులు వరుణ్, మహేష్ ల ఆధ్వర్యంలో..**టిడిపి నాయకులు పంచకర్ల మహేష్, సమ్మెట వరుణ్ ఆధ్వర్యంలో నెహ్రూ చౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము, బూరగడ్డ శ్రీకాంత్, కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఎమ్మెల్యే రాము "జై పవన్ కళ్యాణ్" అంటూ నినాదాలు చేయడంతో జనసైనికులు, అభిమానులు పెద్దఎత్తున స్పందించారు. జై పవన్ కళ్యాణ్ నినాదాలతో నెహ్రూ చౌక్ పరిసరాలు మారుమోగాయి.

**సందు పవన్ ఆధ్వర్యంలో వేడుకలు..** గుడివాడ ఆఫీసర్స్ క్లబ్‌లో జనసేన నాయకుడు సందు పవన్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని కేక్ కట్ చేసి జనసేన నాయకులు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

**వేమూరి త్రినాథ్ ఆధ్వర్యంలో..** కుమ్మరి చెరువు వద్ద జనసేన నాయకుడు వేమూరి త్రినాథ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు విందును ఎమ్మెల్యే ప్రారంభించారు.

**పెద ఎరుకపాడులో సందడి..** పెద ఎరుకపాడులో జనసేన నాయకులు పుచ్చకాయల బుజ్జి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలకు కేక్ తినిపించి పవన్ కళ్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పై వేడుకల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, బొంబాయి శ్రీను, చేకూరు జగన్మోహన్రావు, నిమ్మగడ్డ సత్యసాయి, ఏపీ ఫిషరీస్ కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు, బిజెపి జిల్లా నాయకులు అంగడాల సతీష్, టిడిపి నాయకులు పంచకర్ల మహేష్, పోలసి ఉమా, పంచమర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు సాయన రాజేష్, తోట చిన్నారి, ఇంటూరి గజేంద్ర, తారక రామారావు, కనకదుర్గ, కళ్యాణి, శిరీష.. కుమ్మరి చెరువు వద్ద జరిగిన వేడుకల్లో పంచకర్ల అమర్, కె. ఆంజనేయులు, పి. పూర్ణ, వెంకట రావు, వి. పవన్, డాన్ చందు అండ్ ఫ్రెండ్స్, పి. సౌమ్య, కె. పద్మా.. గుడివాడ క్లబ్ లో జరిగిన వేడుకల్లో గాడి కిరణ్, బురిడి శాంతి నాయుడు, కందికొండ దుర్గ, వంగలపూడి రాము, సయ్యద్ నజీర్, షేక్ రబ్బాని, షేక్ కరీం, బాగి సుమంత్, గొల్లపల్లి నాగబాబు, బండారు నోబుల్ నాయుడు, తూము వెంకటరత్నం, సీతాల సుభాషిని.. పెద ఎరుకపాడులో జరిగిన వేడుకల్లో మత్తే అరవింద్, పుచ్చకాయల రాజేష్, కాట్రగడ్డ అరవింద్, పి.రవి శంకర్.. గుడివాడ పట్టణ వ్యాప్తంగా జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో జనసేన శ్రేణులు, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమం అంటే మహానేత వైఎస్సార్ గుర్తుకొస్తారు

● గుడివాడలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాలు



**గుడివాడ,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మహానేత సేవలను స్మరించుకుంటూ పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం వైయస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో ఆయనను చిరస్మరణీయంగా నిలిపాయని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా, జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలో కొడాలి నాని నాయకత్వంలో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగుతామని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి నారాయణరెడ్డి, పొట్లూరి కృష్ణారావు, లోయ రాజేష్, మొండ్రు వెంకటేశ్వరరావు, కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, గొళ్ళ రామకృష్ణ, గంటా శీను, చింతల భాస్కరరావు, కొర్నిపాటి గణపతి, చింతా నాని, గుదే రవి, కలపాల కిరణ్, కాకొల్లు ప్రసాద్, ఏ.కృష్ణమోహన్, రమణ కుమార్, దుడ్డు చిన్న, జోషి, నైనాల శేషు, క్రేను బాబి, జ్యోతుల మణికంఠ, ఎస్కే బాజీ, షేక్ సైదా, నౌషత్, జివిస్టి భాష, సర్దార్ బేగ్, ఖాదర్ బేగ్, షఫీ ఫాజిల్, అలీబేగ్, కరీముల్లా, అస్లాం, బాజీ, షమ్ము, కరిముల్ల, మామిళ్ళ ఎలీషా, రమేజా, కళావతి, సునీత, శేషం నిర్మల, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## కానుమోలు పంచాయతీకి సాయి హిమామి ఆగ్రో చేయూత



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో సాయి హిమామి ఆగ్రో కంపెనీ ప్రతినిధులు కంప్యూటర్, యూపీఎస్, ప్రింటర్‌ను అందజేశారు. పంచాయతీ తరఫున కోరిన వెంటనే స్పందించి అవసరమైన పరికరాలను సమకూర్చిన కంపెనీ యాజమాన్యానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కానుమోలు పంచాయతీ ఈవో సుభాష్ మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయంలో సేవలను మరింత వేగవంతంగా, సమ-ర్థవంతంగా అందించేందుకు కంప్యూటర్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతా యని తెలిపారు. ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, పంచాయతీ సేవలు తదితరాలను సకాలంలో అందించేందుకు ఈ పరికరాలు దోహ దపడతాయన్నారు. గ్రామ అభివృద్ధికి సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, భవిష్యత్తులోనూ సాయి హిమామి ఆగ్రో కంపెనీ గ్రామ పంచాయతీకి సహాయ సహకారాలు అందించాలని కోరారు. పంచాయతీ సిబ్బంది, గ్రామస్థుల తరఫున కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎండపల్లిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం..



**కృత్తివెన్ను,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** మహానేత రైతు బంధవుడు. వైస్సార్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా ఎండపల్లి పంచాయతీ గాంధీనగర్ లో బుధవారం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది మాజీ సర్పంచ్ పిన్నింటి ప్రభుప్రసాద్ గ్రామ అధ్యక్షులు ఈశ్వర్ లాల్ బాబు పిన్నింటి విశ్వేశ్వరరావు మండల మహిళా అధ్యక్షురాలు జన్యావుల ఝాన్సీ భిక్షలరావు పూర్ణచంద్రావు వెంకన్న గోపాలకృష్ణ చంద్రాల నాని, ఈమన అబ్బులు గంగరాజు శివ వైస్సార్ సీపీ కుటుంబ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరణ



**కోడూరు, సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్‌ను సిద్దినేని గోపి అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు చేతుల మీదుగా పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. అనంతరం కంప్యూటర్, ప్రింటర్‌ను అందించిన సిద్ధినేని గోపిని విక్కుర్తి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించి అభినందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని విద్యాభివృద్ధికి ఉపయోగపడే సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని గోపిని కోరారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉజ్వల భవిష్యత్తుకుఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని విక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, సాంకేతిక సదు-పాయాలను మెరుగుపరుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడా సదు-పాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.పాఠశాలకు విచ్చేసిన విక్కుర్తి కి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కోడూరు మండల విద్యాశాఖ అధికారి రామదాసు, నాంచారయ్య, ఎస్ఎంసి చైర్ పర్సన్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరులో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** బాపులపాడు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేలేరు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టి అమలు చేసిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని కొనియాడారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆవిరినేని శేషగిరిరావు, ఎంపీపీ ఎర్రగర్ల నగేష్, జెడ్పీటీసీ కొమరవల్లి గంగాభవాని, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోడేబోయిన బాబి, కొల్లిచిట్టిబాబు, గూడవల్లి రత్నసుధాకర్, చిన్నుబోయిన శివయ్య, చిన్నాల గణేష్, దొనవల్లి భార్గవ్, పొలగాని రాగడ రాజు, కసుకుర్తి శ్రీనివాసరావు, మాగంటి ప్రసాద్, కె. రాంబాబు, కొడాలి ప్రభాకర్, కొమర్తి సాయి, చిన్నాల నరేష్, జొన్నలగడ్డ జోజి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్లటూరు లో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి



**జి.కొండూరు(వెల్లటూరు),సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** మండలంలోని వెల్లటూరు గ్రామంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ పచ్చిగోళ్ళ అబేద్నగో ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని వైయస్ఆర్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈతాకుల జగదీష్,రాజాపు మాధవి, పచ్చిగోళ్ళ బాబీ, పచ్చిగోళ్ళ చిట్టి బాబు,అలెగ్జాండర్,ఈతాకుల వెంకటేశ్వరరావు, దామెర్ల సాంబయ్య,బొలగాని గంగాధరావు, పుల్లారావు, చింతరాల రాజు, మంద నోవా,తోట కుటుంబరావు,వెంకటేశ్వరెడ్డి,తిరుమల శెట్టి వీరయ్య,సీమోను,సతీష్ తదితరులు పాల్గొన్నా రు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్,ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

### జై కొట్టు రాష్ట్ర యువజన సంఘం లోగో ఆవిష్కరణ



**కాకినాడ,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకినాడ నుంచి జనసైనికులు భారీ ఎత్తున ర్యాలీలతో మోటార్ సైకిల్ పై సందడి చేస్తూ బయలుదేరి వెళ్లారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఇంటి వద్ద నుండి భారీగా బయలుదేరి వెళ్లారు. అలాగే కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ నేతృత్వంలో పిఠాపురానికి వెళ్లారు. కాకినాడ - పిఠాపురం మధ్య బ్యానర్లు, ఫ్లెక్సీలు పవన్ ఫోటోలతో వేడుకగా అలరించారు. పిఠాపురంలోని ఆర్ఆర్ బి హెచ్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర యువజన సంఘాన్ని ప్రారంభిస్తున్నట్లు దానికి సంబంధించిన లోగోను స్క్రీన్ పైన చూపించారు. జనసేన జై కొట్టు అనే నినాదంతో యువజన సంఘం అన్ని రంగాల్లోని ఉంటున్న జనసైనికులకు అధిక భాగస్వామి కల్పిస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వేదిక పైన ప్రకటించారు.సుదూర ప్రాంతాల నుంచి వేడుకలు హాజరైన వారందరికీ మనోహర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేట్ చైర్మన్ తోట సు-ధీర్,కౌడ చైర్మన్ తలాటం సత్య, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త సూర్యకిరణ్ (బాబి),జనసైనికులు మనోహర్ గుప్తా,కరప మండలం జనసేన నాయకులు మెందు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి శ్రేణులు..



**కోడూరు,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కేకును అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కట్ చేశారు. ఈ సందర్భంగా విక్కుర్తి ని టిడిపి శ్రేణులు ఘనంగా సత్కరించారు. అనంతరం కోడూరు పిహెచ్సి నందు రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పిఎసిఎస్ అధ్యక్షులు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## వై ఎస్ ఆర్ జయంతి సందర్భంగా అన్నదానం



**పెడన,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** మహానేత డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం నాడు బంటుమిల్లి రోడ్డు సెంటర్లో వైసీపీ నాయకులు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇక్కడ వున్నా వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పాల రాము నాయకులు బళ్ల గంగయ్య కటకం ప్రసాద్ బందారు మల్లి అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా మహమ్మద్ హుస్సేన్ అహ్మద్‌కు ఘన సన్మానం



**విజయవాడ, సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ ట్రిబ్యునల్ సభ్యునిగా ఎన్నికైన జనాబ్ మౌలానా మహమ్మద్ హుస్సేన్ అహ్మద్ ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బార్ ఫెడరేషన్ అధ్యక్షులు, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జనాబ్ ఏ.కే. భాషా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ చైర్మన్ జనాబ్ మహమ్మద్ ఫరూక్ షిబ్లీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మౌలానా మహమ్మద్ హుస్సేన్ అహ్మద్ కి అభినందన జ్ఞాపికను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మతిన్, సుప్రీంకోర్టు న్యాయవాది ఆలీ , సీనియర్ న్యాయవాది భార్గవ్, సమియుల్లా తదితరులు పాల్గొని మౌలానా మహమ్మద్ హుస్సేన్ అహ్మద్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ ట్రిబ్యునల్ సభ్యునిగా మౌలానా మహమ్మద్ హుస్సేన్ అహ్మద్ ఎన్నిక కావడం న్యాయవాద సమాజానికి గర్వకారణమని, ఆయన తన న్యాయ పరిజ్ఞానం, అనుభవంతో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రజలకు, న్యాయ వ్యవస్థకు విశిష్టమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# అనేక విద్యార్హతలు.. ఒకే విశ్వవిద్యాలయంతో సుదీర్ఘ అనుబంధం

## డాక్టర్ రవికుమార్ బొప్పనకు ఘన సత్కారం




**గుంటూరు,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పర్యాటక, ఆతిథ్య నిర్వహణ విభాగంలో బుధవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు హాజరై తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి డాక్టర్ రవికుమార్ బొప్పనను విభాగాధిపతి ప్రొఫెసర్ పి. పూర్ణచంద్రరావు, సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. డాక్టర్ రవికుమార్ బొప్పనకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంతో సుదీర్ఘమైన విద్యా అనుబంధం ఉంది. ఇదే విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆయన పలు ఉన్నత విద్యా కోర్సులను పూర్తి చేశారు. పర్యాటక, ప్రయాణ నిర్వహణలో ఎంబీఏ, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్‌లో ఎంఏ, వ్యవసాయ ఆర్థిక శాస్త్రం, గ్రామీణాభివృద్ధిలో ఎంకామ్ తో పాటు అనుబంధ సిద్ధార్థ లా కళాశాల నుండి బీఎల్ అభ్యసించారు. సహకార నిర్వహణలో ఉన్నత డిప్లొమాను సైతం పొందారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయంలోని వాణిజ్య, వ్యాపార నిర్వహణ విభాగం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. 'సామాజిక మాధ్యమాల నిర్వహణ వ్యూహాలు -- సంప్రదాయ మాధ్యమాలపై వాటి ప్రభావం -- ఒక విశ్లేషణ' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల్లో విద్యను అభ్యసించిన డాక్టర్ రవికుమార్ బొప్పనకు ఈ సంస్థతో ప్రత్యేక అనుబంధం ఉంది. విద్యార్థిగా తాను గడిపిన విశ్వవిద్యాలయ ప్రాంగణానికి పూర్వ విద్యార్థిగా తిరిగి రావడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొఫెసర్ పి. పూర్ణచంద్రరావు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్.ఏ. రహిమాన్ సాహెబ్, అధ్యాపకులు డాక్టర్ జి. జ్యోతి, డాక్టర్ ఎన్. గీతా సోని, డాక్టర్ కె. రాజేష్, డాక్టర్ చ. రాజీవ్ తదితరులు డాక్టర్ రవికుమార్ బొప్పనను అభినందించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ అధ్యాపకులను, స్నేహితులను కలుసుకుని విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులతో నిరంతర అనుబంధాన్ని కొనసాగించడం ద్వారా విశ్వవిద్యాలయానికి, ప్రస్తుత విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అధ్యాపకులు పేర్కొన్నారు.

# పల్లె ప్రజల ఆరోగ్య నిలయాలుగా గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు - మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

- జి.కొండూరు,చెవుటూరులో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే





**జి.కొండూరు,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు పల్లె ప్రజల ఆరోగ్య నిలయాలుగా నిలవనున్నా యని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.మండలంలోని చెవుటూరు, జి.కొండూరు గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ అండ్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు బుధవారం సాయంత్రం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వొ ఇందుమతి తో కలిసి ప్రారంభించారు. ఒక్కో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి రూ.36 లక్షల చొప్పున మొత్తం రూ.72 లక్షల నిధులను వెచ్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం కోసం దూర ప్రాంతాల కు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ముఖ్యమన్నారు. నూతనంగా నిర్మించిన ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ ల ద్వారా జి.కొండూరు, చెవుటూరు గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా వైద్య సేవలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు.ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేయడంలో భాగంగానే విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రతి కుటుం బానికి ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జి.కొండూరు మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు, ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, తహశీల్దార్ రెబ్కా రాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్,ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని,అంకెం సురేష్,ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షు లు కొల్లి నాగేశ్వరరావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ వుయ్యూరు నరసింహారావు,పజ్జూరు రవి కుమార్, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు(బుల్లి), చెవుటూరు పిఎసిఎస్ చైర్మన్ ఈమని మురళీకృష్ణ, కుంటముక్కల పిఎసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి, మంగళం పాటి వెంకటేశ్వరరావు, పచ్చిగోళ్ళ బాలకృష్ణ, బెజవాడ గణపతి,వుయ్యూరు చంద్రశేఖర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి రమాదేవి,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన జడ్పిటిసి మందా జక్రి



**జి.కొండూరు(కందులపాడు),సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి ని జి.కొండూరు మండలంలోని కందులపాడు గ్రామ శివారు చేగిరెడ్డిపాడు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నే రాకేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం కందులపాడు అడ్డరోడ్డు జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జి.కొండూరు మండల జడ్పిటిసి మందా జక్రధరరావు(జక్రి) ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి,మాజీ మంత్రి, దివంగత నేత చనమోలు వెంకట్రావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జక్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయా యని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యర్ర బెనర్జీ,యర్ర సాంబశివరావు,షేక్ హఫీజ్, వట్టికూటి చంటి, యూత్ లీడర్ మందా రవికుమార్, వెల్లటూరు గ్రామానికి చెందిన కట్ట బాబు, చేగిరెడ్డిపాడు,కందులపాడు గ్రామాల జక్రి యూత్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలి..

- బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ డిమాండ్
- బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి సూటి ప్రశ్న..






**హైదరాబాద్,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తున్నారు. ఘట్కేసర్ లో జన్మించిన సంఘం లక్ష్మీబాయి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధురాలు, మహిళా సాధికారతకు మార్గ దర్శకురాలు, మహిళా కళాశాలలు, మహిళ వసతి గృహాలు నిర్వహించిన విద్యావేత్త, తొలి మహిళా పార్లమెంట్ సభ్యురాలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి సంఘం లక్ష్మీబాయి పేరు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని, విగ్రహాన్ని కూడా ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తున్నామని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని, తెలంగాణ ఉద్యమ నాయకురాలు అయిన ఆమెకు గుర్తింపు తీసుకురావాలనీ బీసీ కులాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేయాలని కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన సంగం లక్ష్మీబాయి పేరుమీద జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని, ఆమె విగ్రహం పెట్టాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం నామకరణం కోసం కాదని శాశ్వతంగా గుర్తింపు ఉండడం కోసమని భేరి పేర్కొన్నారు. భేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర బీసీ సంఘాల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంటు ముకుందం, బీసీ కుల సంఘాల రాష్ట్ర గౌరవ ముఖ్య సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్, బీసీ కుల సంఘాల రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కొంటు సుమన్, ఉప్పల్ అధ్యక్షులు ఎంవిఎస్ నాయక్ గారు, అన్నా నగర్ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, బిహెచ్ఈఎల్ అధ్యక్షులు కీర్తి కుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గండి మైసమ్మ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, పులి రాజేందర్, నోముల ప్రవీణ్ కుమార్ గారు, కొల్చారం అధ్యక్షులు మురళీధర్, గజ్వేల్ అధ్యక్షులు ఇస్మాయిల్, శ్రీకాంత్ రెడ్డి, సిద్ధార్థ ముదిరాజ్ , శీను పటేల్ , బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, పద్మశాలి రాష్ట్ర నాయకులు సత్యం నేత, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం యువ నాయకులు శివకుమార్, రాష్ట్ర రజక సంఘం నాయకులు కిరణ్, మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ఘనంగా నందమూరి హరికృష్ణ 70వ జయంతి వేడుకలు

- టీటీడీ కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరాల నిర్వహణ
- ఎన్టీఆర్, హరికృష్ణ లకు నివాళులర్పించి పుష్పాంజలి ఘటించిన నేతలు





**పామర్రు/గన్నవరం,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** చైతన్యరథ సారథి, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ 70వ జయంతి సందర్భంగా కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలోని టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరులోని నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరికృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వైద్య, రక్తదాన శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తో పాటు కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్, సూరపనేని హనుమంతరావు, డాక్టర్ సోమశేఖర్, చిన్నపాటి గాంధీ, గొట్టిపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ హరికృష్ణ ప్రజల మధ్య తిరిగిన నాయకుడని, ఆయన పర్యటనలకు అపూర్వ ప్రజాదరణ లభించేదని గుర్తు చేశారు. 1995లో విద్యార్థిగా ఉన్న సమయంలో హరికృష్ణ పర్యటనను ప్రత్యక్షంగా చూసిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, విజయవాడ నుంచి గుడివాడ మీదుగా సాగిన ఆ యాత్రకు ప్రజలు గంటల తరబడి స్వాగతం పలికిన దృశ్యాలు ఇప్పటికీ కళ్లముందు మెదులుతున్నాయని చెప్పారు. రవాణా శాఖ మంత్రిగా హరికృష్ణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ట్రాక్టర్ పన్ను రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. గోదావరి వరదల సమయంలో జోలె పట్టి విరాళాలు సేకరిస్తూ బాధితుల కోసం కృషి చేసిన సేవాస్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. డ్రైవింగ్‌పై ఆయనకు ఉన్న మక్కువ, ప్రజలతో కలిసిమెలిసి ఉండే స్వభావం ఆయనను ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని అన్నారు. హరికృష్ణ సొంత గ్రామంలో ఆయన జయంతిని పురస్కరించుకుని రక్తదాన, వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

- ఈ నెల 5 వ తేదీ లోపు చర్చలకు పిలవాలి
- చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం
- సెప్టెంబర్ 5న రాష్ట్ర జేఏసీ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ
- ఏపీజేఏసి జిల్లా చైర్మన్ డి ఎస్ ఎన్ రెడ్డి



**విజయవాడ,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఈ నెల 5 వ తేదీ లోపు ఉద్యోగ సంఘాలను చర్చలకు రావాలని లేకుంటే జే ఏ సి రాష్ట్ర కమిటీ తీసుకున్న కార్యాచరణ లో భాగస్వామ్యులయ్యేందుకు సిద్ధం గా ఉండాలని జిల్లా జే ఏ సి చైర్మన్ డి .సత్యనారాయణ రెడ్డి పిలుపు నిచ్చారు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సమావేశం బుధవారం విజయవాడలోని ఎన్జీఓ హోంలో జిల్లా జేఏసీ ఛైర్మన్ డి.సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారం, ప్రభుత్వంతో చర్చలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. పీఆర్సీ, డీఏలు, సరెండర్ లీవ్‌లు, పెండింగ్ బకాయిల చెల్లింపులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా ఉద్యోగులు సంయమనం పాటిస్తూ ప్రభుత్వానికి సహకరిస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఉద్యోగ సంఘాలను వెంటనే చర్చలకు ఆహ్వానించాలని జేఏసీ కోరింది. చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ఉద్యోగ సంఘాల తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఇప్పటికే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ జేఏసీ సంఘాలతో సమావేశమై ఉద్యోగుల సమస్యలను తెలుసుకున్నప్పటికీ, పీఆర్సీ, డీఏలు, ఇతర బకాయిల విషయంలో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయం తీసుకుని ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తిని తొలగించాలని కోరారు. సెప్టెంబర్ 5వ తేదీలోపు ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన మార్గాన్ని ప్రకటించాలని సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే సెప్టెంబర్ 5న జరిగే రాష్ట్ర జేఏసీ సమావేశంలో తదుపరి కార్యాచరణపై కీలక నిర్ణయం తీసుకుంటామని నాయకులు తెలిపారు. కో చైర్మన్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఉద్యమాలు, సమ్మెలు జే ఏ సి కి కొత్తేమీ కాదని, అయితే ప్రస్తుతం సమస్యలు చర్చల దశలో ఉన్నందున ఇప్పటివరకు సంయమనం పాటిస్తున్నామని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం చర్చలకు ముందుకు రాకపోతే రాష్ట్ర జేఏసీ తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా ఉద్యమ కార్యాచరణలో జిల్లా ఉద్యోగులు ఐక్యంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశం లో కో-ఛైర్మన్స్ పి.రమేష్ జి. అనుగ్రహ ప్రసాద్ వైస్ చైర్మన్ జి.నారాయణరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ జి .రామకృష్ణ జాయింట్ సెక్రటరీ విష్ణువర్ధన్ రావు కార్యవర్గ సభ్యులు పి .నాగరాజు వి .శ్రీనివాసరావు వి.రాధిక కె.శివలీల బి.విజయశ్రీ సి హెచ్ శ్రీదేవి నజీరుద్దీన్ వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

# దానవీర్ కార్యక్రమంలో సేవా స్ఫూర్తితో పంచాయతీకి కంప్యూటర్ అందజేసిన తుమ్మలపల్లి



**కంకిపాడు,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా తన వంతు సహాయం ఎప్పుడు అందజేస్తానని తుమ్మలపల్లి తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. కంకిపాడు మండలంలో దానవీర్ కార్యక్రమంలో భాగంగా కంకిపాడు గ్రామపంచాయతీకి టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ సేవా దృక్పథంతో కంప్యూటర్‌ను అందజేశారు. సుమారు రూ.79 వేల విలువైన కంప్యూటర్‌ను పంచాయతీ కార్యాలయానికి అందించడం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయంలో పరిపాలనా కార్యకలాపాలు, ప్రజలకు అందించే సేవలను మరింత వేగవంతంగా నిర్వహించేందుకు కంప్యూటర్ ఉపయోగపడుతుందని హరికృష్ణ తెలిపారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కంప్యూటర్‌ను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు హరికృష్ణను అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పంచాయతీ సిబ్బంది సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ నూతన లాకర్ల ప్రారంభం..

- రైతులు, ఖాతాదారుల భద్రతకు సహకార బ్యాంకులు మరింత బలోపేతం.
- కేడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలోని ముండ్లపాడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో నూతనంగా ఏర్పాటు చేసిన లాకర్లను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ , జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. పిఎసిఎస్ చైర్మన్ ఉమ్మనేని పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన లాకర్లను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సహకార బ్యాంకుల ద్వారా రైతులు, ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడంతో పాటు వారి విలువైన వస్తువులు, పత్రాలు భద్రంగా ఉంచుకునేందుకు లాకర్ సదుపాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు, మహిళా సంఘాలకు, గ్రామీణ ప్రజలకు సులభతరమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పిఎసిఎస్ లను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం ద్వారా గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.ముండ్లపాడు పిఎసిఎస్ లో నూతన లాకర్ల ఏర్పాటు ద్వారా ఖాతాదారులకు అదనపు భద్రత, సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమని నెట్టెం రఘురామ్,శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పిఎసిఎస్ చైర్మన్ లు ,బ్యాంకు అధికారులు, సిబ్బంది, సహకార సంఘం సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## పేకాట స్థావరంపై ఎస్సై అయ్యప్ప మెరుపుదాడి



**చేజర్ల సెప్టెంబర్ 02 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని ఏటూరు గ్రామంలో పొలాల్లో పేకాట ఆడుతున్న జూదరులపై చేజర్ల మండల ఎస్సై అయ్యప్ప బుధవారం మెరుపు దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ అక్కడికి చేరుకుని వారిని పట్టుకోవడం జరిగినది. వారి వద్ద నుండి 7600 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ అయ్యప్ప తెలిపారు. అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

## హిందూ సాంస్కృతి, సాంప్రదాయాలలో వినాయక చవితికి విశిష్ట స్థానం

**వినాయకునికి కర్ర పూజ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 2 (వార్తాప్రభ):** హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ ఆవరణలో గణేష్ చతుర్థి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం వినాయకుని కర్ర పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కర్ర పూజను ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు .హిందూ సంస్కృతీ సంప్రదాయాల్లో వినాయక చవితికి విశిష్ట స్థానం ఉందన్నారు. గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో భక్తిభావంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు, భక్తులు గౌతమ్ గౌడ్‌కు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘనంగా టిరుపెక్స్--2026 జిల్లా స్థాయి తపాలా బిళ్లల ప్రదర్శన

**తిరుమల క్షేత్ర వైభవాన్ని ప్రతిబింబించే నాలుగు ప్రత్యేక తపాలా కవర్లు విడుదల**



**తిరుపతి, సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి** తపాలా శాఖ, తిరుపతి డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టిరుపెక్స్--2026 జిల్లా స్థాయి తపాలా బిళ్లల ప్రదర్శన తిరుపతిలో ఘనంగా ప్రారంభమైంది. అలిమేలు మంగాపురం సమీపంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను తిరుమల తిరుపతి దేవస్థానాల అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఫిలాటెలీ అభిరుచి కలిగిన పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానాలకు సంబంధించిన ఆనంద నిలయం, జాపాలి తీర్థం, శ్రీవారి పాదాలు, ఆకాశగంగ తీర్థం తదితర విశిష్ట ప్రదేశాలను ప్రతిబింబించే నాలుగు ప్రత్యేక తపాలా కవర్లను విడుదల చేశారు. తిరుమల క్షేత్రంలోని ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తపాలా జ్ఞాపికల రూపంలో ప్రజలకు పరిచయం చేయడమే ఈ ప్రత్యేక కవర్ల ఉద్దేశమని అధికారులు తెలిపారు. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ ఫిలాటెలీ అనేది కేవలం తపాలా బిళ్లలను సేకరించడం మాత్రమే కాదని, దేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని తెలుసుకునే మంచి మార్గమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఫిలాటెలీ పట్ల ఆసక్తిని పెంపొందించడం ద్వారా వారి జ్ఞానం, సృజనాత్మకతను మరింత అభివృద్ధి చేయవచ్చన్నారు. టిరుపెక్స్--2026లో భాగంగా విద్యార్థుల కోసం ఫిలాటెలీపై అవగాహన కార్యక్రమాలు, లేఖా రచన పోటీలు, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రదర్శన సెప్టెంబరు 3వ తేదీ వరకు కొనసాగుతుందని, విద్యార్థులు, తపాలా బిళ్లల సేకరణపై ఆసక్తి ఉన్నవారు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రదర్శనను సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్ జనరల్, కర్నూలు రీజియన్ డా. వనితా ఉపేందర్, ఇతర తపాలా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాప్రసాద్ రావు జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి, సెప్టెంబర్2(వార్తా ప్రభ):** కూకట్ పల్లి డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు దుర్గ ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు బుధవారం వివేకానంద నగర్ కాలనీ లోనీ బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఘనంగా జరిగాయి. వడ్డేపల్లి రాజేశ్వరరావు దుర్గాప్రసాద్ కు స్వీట్ తినిపించి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు దానబోయిన నర్సింగ్ రావు, ప్రశాంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ డైరెక్టర్ డా. గుడారు జగదీష్‌కు నైనార్ మహేష్ యాదవ్ శుభాకాంక్షలు





**తిరుపతి, సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నూతన సంచాలకులు, ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గుడారు జగదీష్‌ను పలువురు ప్రముఖులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ శ్రీ నైనార్ మహేష్ యాదవ్ ప్రత్యేకంగా పాల్గొని డా. జగదీష్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నైనార్ మహేష్ యాదవ్ డా. జగదీష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి, స్విమ్స్ అభివృద్ధికి ఆయన అందించే సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. స్విమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థకు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఆధునిక వైద్య సదుపాయాలను మరింత విస్తరించి స్విమ్స్‌కు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి, టీటీడీ పాలక మండలి సభ్యురాలు పనబాక లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు, ఎస్వీఆర్ఆర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తిరుపతి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు బి. మునిస్వామి తదితరులు పాల్గొని డా. గుడారు జగదీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. స్విమ్స్‌లో వైద్య సేవల నాణ్యతను మరింత పెంచి, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలని ప్రముఖులు ఆకాంక్షించారు. టీటీడీ ఆధ్వర్యంలోని స్విమ్స్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని వారు అభిలషించారు.

# కంకిపాడులో ఘనంగా నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలు



**కంకిపాడు సెప్టెంబర్ (వార్తా ప్రభ, ప్రతినిధి)** ప్రముఖ సినీనటుడు, రాజకీయ నాయకుడు, నందమూరి కుటుంబ సభ్యుడు నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలను కంకిపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నందమూరి హరికృష్ణ సినీ రంగంతో పాటు రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. నందమూరి తారక రామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేసిన నాయకుడిగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన జయంతిని జరుపుకోవడం ప్రతి నందమూరి అభిమానికీ గర్వకారణం” అని అన్నారు. హరికృష్ణ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో కాంగ్రెస్ వర్సెస్....బిఆర్ఎస్ శ్రేణుల ఉద్రిక్తత.

**ఇరువర్గాల మధ్య తోపులాట**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 2 (వార్తా ప్రభ):** జవహర్ నగర్ లో కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతల మధ్య ఉధృత నెలకొంది. జవహర్ నగర్ లో కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది వైయస్సార్ వర్ధంతి నేపథ్యంలో మున్సిపల్ ఆఫీసు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నేతలు నివాళులర్పిస్తుండగా పక్కనే 6 గ్యారంటీల అమలుపై బిఆర్ఎస్ నేతలు నిరసన తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతల మధ్య మాట మాట పెరిగి తోపులాటకు దారి తీసింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బాలాజీ నగర్ లో బుధవారం ఉద్రిక్తతకు దారితీసింది. 420 మీటర్ల బాకీ కార్డులను ప్రదర్శిస్తూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ హామీలు అమలుపై ప్రశ్నించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు బాకీ కార్డులను అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. అయితే బిఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. బాకీ కార్డులను చించి వేయడంతో పాటు తమ కార్యకర్తలతో దురుసుగా ప్రవర్తిస్తూ నిరసన కార్యక్రమానికి ఆటంకం కలిగించారని మాజీ మేయర్ బి ఆర్ ఎస్ నేత మేకల కావ్య మండిపడ్డారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



**కాకినాడ సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి** కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వెయ్యికి పైగా ద్విచక్ర వాహనాలతో పిఠాపురానికి జనశ్రేణి తరలివెళ్లారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ జనసేన నాయకులు, యువత, కార్యకర్తలు భారీ సంఖ్యలో పిఠాపురం నియోజకవర్గానికి బయలుదేరారు. సామర్లకోట పట్టణంలోని ప్రత్తిపాడు సెంటర్ వద్ద తుమ్మల రామస్వామి జెండా ఊపి బైక్ ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. అనంతరం జి. రాగంపేట, వడ్లమూరు, గోరింట, పులిమేరు, దివిలి గ్రామాల మీదుగా విరవ, విరవాడ గ్రామాల మీదుగా ర్యాలీ కొనసాగి పిఠాపురంలోని ఆర్ఆర్ బి హెచ్ఆర్ గ్రౌండ్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుంది. జనసేన జెండాలతో అలంకరించిన వాహనాలు, నినాదాలతో ర్యాలీ సాగడంతో మార్గమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డిసిసిబి తుమ్మల రామస్వామి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఒక పెద్ద పండుగలా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో కూడా పార్టీ శ్రేణులు, యువత ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పిఠాపురంనియోజక వర్గంలో జనసేన పార్టీ యువజన విభాగ నిర్మాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కార్యకర్తలు చూపిస్తున్న ఉత్సాహం అభినందనీయమని అన్నారు. ఈ భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో నాయకులు సరోజ వాసు, పోలమర శెట్టి సత్తిబాబు, పిట్టా జానకి రామారావు, మంచం సాయిబాబు, పెంకె వెంకటలక్ష్మి, పెద్దాపురం నియోజకవర్గంలోని జనసేన నాయకులు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు మెయిల్ క్రిష్ణారెడ్డి మెరుగైన సేవలు...



**గుడ్లవల్లేరు: సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి** మండలంలోని పేద కుటుంబాల వారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు మెరుగైన సేవలను అందిస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్-- ప్రైవేట్ -- పీపుల్ -- పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని వడ్లమన్నాడు చెందిన కారుమూరి విజయ్‌కుమార్‌కు రూ.54వేల జీవనోపాధి దేశీ పౌల్ట్రీ బ్రీడింగ్ యూనిట్‌ను అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన కల్లూరి దళయ్యకు రూ.37వేల విలువైన సైడ్ వాల్స్ కవర్లు, తాళ్లు, దోమ తెరల తయారీ యూనిట్‌ను అందించారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

## విజయవంతం గా ముగిసిన మెగా రక్తాదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరం



**నూజివీడు, సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి** నూజివీడు నియోజకవర్గంలో జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు జరగక జనసేన పార్టీ జిల్లా నాయకులు ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ శిబిరాలును సందర్శించి సునీల్ కుమార్ సేవ గుణం ను కమిట్మెంట్ ను అభినందించారు ఎం.సునీల్ కుమార్ గత కొన్ని నెలలు గా నూజివీడు టౌన్ పరిసర ప్రాంతాల్లో అమెరికన్ హాస్పిటల్ సౌజన్యం తో అనేక క్యాంప్ లు పెట్టి పేద ప్రజలుకి ఎంతో సేవ చేస్తున్నారని ఇప్పటివరకు మెడికల్ క్యాంప్ లు వలన దాదాపు 100 మంది దాకా ఉచితంగా ఓపరేషన్స్ చెయ్యించడం చాలా అభినందనీయం అని కొనియాడారు అంతేకాకుండా రక్తదాన శిబిరం కూడా పెట్టి నూజివీడు ప్రభుత్వ హాస్పిటల్ వారి బ్లడ్ బ్యాంక్ కి బ్లడ్ పంపడం చాలా గొప్ప విషయం అని అన్నారు బ్లడ్ ఇచ్చిన దాతలుని కొనియాడారు వారికి సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల కమేష్, రామిశెట్టి తేజస్విని, రేపాని రాజు, ఎస్. కె .బాజి ,రాజశేఖర్,దద్దనాల శ్రీనివస్ ,మరియు జనసేన నాయకులు వీర మహిళలు భారీఎత్తున పాల్గొన్నారు..

## కేక్ కట్.. స్వీట్ల పంపిణీ.. విందు భోజనాలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 2(వార్తాప్రభ)** జనసేన పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం హనుమాన్ జంక్షన్‌లో జనసేన నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డులోని బస్‌స్టేషన్ ఎదురుగా సాయినాథ్ హోటల్ వద్ద కేక్ కట్ చేసి అభిమానులకు స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. అనంతరం ఏలూరు రోడ్డులోని ఆశాజ్యోతి, గుడివాడ రోడ్డులోని ప్రజ్వల హోమ్ శక్తి సదన్‌లోని వారికి, బాపులపాడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. సేవా కార్యక్రమాలతో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించడం అభినందనీయమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి గంగాధరరావు (బుచ్చిబాబు), యజ్ఞవరపు శ్రీనివాసరావు, పరుచూరి సుజిని, కొలసాని శివలీల, నరహరశెట్టి రమేష్‌చంద్ర, యజ్ఞవరపు శ్రీరామకృష్ణ ప్రసాద్, నోచర్ల సోమేశ్వరరావు, డాక్టర్ రెల్లి సుబ్బారావు, గరికపాటి చంటి, వడ్డి చంద్రశేఖర్, వడ్డి రాము, రాపర్ల మురళి, చలమలశెట్టి శివకుమార్, సుంకర రాము, రాళ్లపల్లి విష్ణువర్ధనరావు, రామిశెట్టి వరప్రసాద్, బొండాడ హనుమాన్, కటకం నాగేశ్వరరావు, పెండ్యాల పవన్, బూర్ల శ్రీనివాస్, నోచర్ల అంజన్‌కుమార్, గంటా నాగులు, ఆశాజ్యోతి వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్‌కు సంపూర్ణ ఆరోగ్యం కలగాలి

**: ప్రభుత్వ విప్ యార్లగడ్డ**



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలు హనుమాన్ జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జనసేన గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడు చలమలశెట్టి రమేష్‌బాబుతో కలిసి అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా జనసేనను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ అభినందనీయుడన్నారు. ‘జై కొట్టు’ కార్యక్రమంతో యువతను మరింత చైతన్యవంతం చేసి జనసేనను పటిష్ఠం చేయాలని పిలుపునిచ్చారు. జనసైనికులు, వీర మహిళలు ఐక్యంగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. పవన్ కల్యాణ్‌కు సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మూల్పూరి సాయి కళ్యాణి, వెంకటలక్ష్మి, దయాల రాజేశ్వరరావు, చలసాని శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీనివాసరావు, అల్లాడశెట్టి నాగేశ్వరరావు, పరుచూరి సుజిని, బండారు లక్ష్మీ ప్రసన్న, శివలీల, లింగం శ్రీధర్, ఆర్నేపల్లి సూరిబాబు, మొవ్వా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.